www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
23.03.2024
సంపుటి:2 సంచిక:161

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# పీడీ యాక్ట్ అరెస్ట్‌లకు గుడ్డిగా ఓకే చెప్తరా?

- అడ్వైజరీ బోర్డు ఏమైనా రబ్బరు స్టాంపా?
- నిర్భందాలకు కారణాలు ఉన్నాయంటే సరిపోదు
- కేసు విచారణలో నిలుస్తుందో లేదో చూసుకోవాలి
- సలహామండలి పనితీరుపై సుప్రీంకోర్టు సీరియస్
- నల్గొండకు చెందిన ఇద్దరిని రిలీజ్ చేయాలని ఆదేశం




..మిగతా 2 లో



ఢిల్లీ లిక్కర్‌స్కాంలో అరెస్ట్‌అయ్యి ఈడీ కస్టడీలో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. రాజ్యాంగ చట్టబద్ధతపై దాఖలైన మరో కేసుతో కలిపి విచారిస్తామని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. విచారణలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీరుపై కవిత తరపు న్యాయవాది కపిల్ సిబల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిణామాలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురిచేస్తున్నాయని కవిత కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

# కవితకు బెయిల్ ఇవ్వలేం

- తేల్చి చెప్పిన సుప్రీం కోర్టు
- ముందు ట్రయల్ కోర్టుకు వెళ్లండి
- ఆర్థిక స్థోమత ఉందని డైరెక్ట్‌గా రావొద్దు
- ఎంతటి వారైనా రూల్స్‌పాటించాల్సిందే
- రాజ్యాంగ ఉల్లంఘనలపైనే విచారిస్తం
- సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు
- ఈడీ తీరుపై కవిత న్యాయవాది ఆందోళన
- కపిల్‌సిబల్ భావోద్వేగానికి గురికావొద్దన్న జస్టిస్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఈ క్రమంలోనే జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆయనను భావోద్వేగానికి గురికావొద్దని వారించారు. ఈ కేసులో కవితను ఒకసారి సాక్షిగా, మరోసారి నిందితురాలిగా పిలిచారన్న కపిల్ సిబల్, ఒక్క బలమైన సాక్ష్యం లేకుండా దర్యాప్తు సాగుతోందన్నారు. అప్రూవర్లు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే కేసు దర్యాప్తు సాగుతోందని సుప్రీంకోర్టుకు వివరించారు.

**కవిత అరెస్ట్‌లో రూల్స్‌క్రాస్‌చేయలేదు**

కవిత అరెస్ట్‌లో రూల్స్‌క్రాస్‌చేయలేదని ప్రస్తుతానికి తాము కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో తాము బెయిల్

..మిగతా 2 లో

# ప్రజాస్వామ్య చరిత్రలో ఇదో చీకటి రోజు

- విపక్షాన్ని నామరూపాలు లేకుండా చేసే కుట్ర
- కేంద్రం పావులుగా ఈడీ, సీబీఐ, ఐటీ
- అక్రమ కేసులను వెనక్కి తీసుకోండి
- బీజేపీలో చేరితే కేసులే ఉండవా?
- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో కేంద్రంలోని అధికార బీజేపీ వ్యవహరిస్తున్నదని ఇటీవల జరిగిన జార్ఖండ్ ముఖమంత్రి హేమంత్ సోరెన్, బిఆర్ ఎస్ ఎంఎల్సీ కవిత అరెస్టు ఘటనలు రుజువు చేస్తున్నాయన్నారు. ఇందుకోసం ఈడీ, సీబీఐ, ఐటీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పావులుగా వాడుకుంటున్నదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న బీజేపీ ప్రభుత్వ చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని కేసీఆర్ ప్రకటించారు. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపిత



..మిగతా 2 లో

# కేజ్రీవాల్‌కు 6 రోజుల ఈడీ కస్టడీ

- రెండున్నర గంటల పాటు వాదనలు
- కస్టడీకి ఇవ్వాలని కోరిన ఈడీ
- మార్చి 28 వరకు కస్టడీలో విచారణ
- రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు

**విశాల భారతి, న్యూఢిల్లీ:**

లిక్కర్ కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఆరు రోజుల కస్టడీ విధించింది. దీంతో ఈ నెల 28 వరకు కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తీసుకుని విచారించనుంది. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి విచారణ కోసం గురువారం కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు.. రాత్రి వరకు విచారణ జరిపి అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను 10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరింది. కాగా, ఆరు రోజుల కస్టడీకే కోర్టు అనుమతించింది. ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ విషయాన్ని ఎన్నికల సంఘాని వరకు ఇండియా కూటమి పార్టీల నేతలు తీసుకెళ్లారు. ఆ సమయంలో వారితోపాటు కేజ్రీవాల్ సతీమణి సునీత కూడా ఉన్నారు. "ఇది ఢిల్లీ ప్రజలకు జరుగుతున్న ద్రోహం. మీ ముఖ్యమంత్రి ఎప్పుడూ మీ వెంటే ఉన్నారు. లోపల ఉన్నా బయట అయినా ఆయన జీవితం దేశానికే అంకితం. ప్రజలకు అన్నీ తెలుసు" అని ట్వీట్ చేశారు.

ఎన్నికల కమిషన్‌ను కలిసిన తర్వాత మీడియాతో కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ మాట్లాడారు. "కేజ్రీవాల్ అరెస్ట్ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాం. మీరు (కేంద్రం)



..మిగతా 2 లో



# కాంగ్రెస్ పార్టీలోకి.. మేయర్ విజయలక్ష్మి?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్‌ఎస్ కీలక నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తోంది. ఇప్పటికే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్ లో వైరల్ అవుతోంది. తాజాగా నగర మేయర్, బీఆర్‌ఎస్ పార్టీ కీలక నేత కె.కేశవరావు కుమార్తె గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజుల కిందనే సీఎం రేవంత్ ను విజయలక్ష్మి కలిశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో శుక్రవారం విజయలక్ష్మి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత రోహిణ్ రెడ్డి కూడా వీరితో పాటు ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో, విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నారనే ప్రచారానికి మరింత బలం చేకూరినట్టయింది.

# మరో ఇద్దరు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థుల ప్రకటన

- మెదక్ బరిలో మాజీ ఐఏఎస్ వెంకట్రామి రెడ్డి
- నాగర్ కర్నూల్ అభ్యర్థిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్
- ఇప్పటి వరకు 13 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన





**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల కోసం బీఆర్‌ఎస్ మరో ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నూల్ లోక్‌సభ అభ్యర్థిగా రిటైర్డ్‌ఐపీఎస్ ఆఫీసర్‌ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెదక్ అభ్యర్థిగా రిటైర్డ్‌ఐఏఎస్ ఆఫీసర్‌పి. వెంకట్రామి రెడ్డి పేర్లను పార్టీ చీఫ్‌కేసీఆర్ ఖరారు చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ఇటీవలే బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తు ప్రతిపాదన విఫలం కావడంతో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. ఇక విశ్రాంత ఐపీఎస్ వెంకట్రామి రెడ్డి ప్రస్తుతం బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. మొత్తం 17 స్థానాలకు గానూ ఇప్పటి వరకు బీఆర్‌ఎస్ 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.అంతకు ముందు మెదక్ నియోజకవర్గ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో మెదక్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సమీక్షించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీశ్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ ఛైర్మన్ వంటేరు

..మిగతా 2 లో



# హైదరాబాద్ శివారులో .. భారీగా డ్రగ్స్ స్వాధీనం

- ఇంటర్‌పోల్ అలర్ట్.. రంగంలోకి డీసీ
- 'పీఎస్ఎన్ మెడికేర్' పరిశ్రమలో సోదాలు
- తనిఖీల్లో రూ. 9 కోట్ల 'మెఫీడ్రిన్' స్వాధీనం
- పదేండ్లుగా యూకేకు డ్రగ్స్ ఎగుమతి
- సిగరెట్లలో పెట్టి అమ్ముతున్నట్లు గుర్తింపు
- సంస్థ డైరెక్టర్‌కస్తూరి రెడ్డి అరెస్ట్

..మిగతా 2 లో



# రాజకీయ కక్షతోనే కేజ్రీవాల్ అరెస్ట్

- తెలంగాణ జనసమితి చీఫ్ కోదండరాం
- గుజరాత్‌లో నేరాలు చేసినోళ్లకు క్షమాభిక్షలా?
- కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రొఫెసర్ విమర్శలు

..మిగతా 2 లో

# బీజేపీకి 'బీ' టీమ్ లీడర్‌గా రేవంత్

- ఆయన కాంగ్రెస్ పార్టీ మనిషే కాదు
- రేవంత్ రాహుల్‌నాయకత్వంలో పనిచేస్తలే..
- లిక్కర్ స్కామ్ అనేది ఒక కుట్ర మాత్రమే..
- రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు
- బీఆర్‌ఎస్‌నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లిక్కర్ పాలసీ కేసులో ఈడీ, సీబీఐ వ్యహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ స్పందిస్తున్న తీరుకు పూర్తి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని బీఆర్‌ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి తీరు చూస్తుంటే బీజేపీకి బీ టీం లీడర్ లాగా మాట్లాడుతున్నట్లు ఉన్నది తప్ప కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లుగా ఏ కోశానా కూడా లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాహుల్ నాయకత్వంలో పనిచేయడం లేదని.. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా.. బీజేపీ, మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నారని మరోసారి తేటతెల్లమయ్యిందని స్పష్టం చేశారు.మద్యం పాలసీ కేసు విషయంలో ఇన్నాళ్లుగా తాము చెబుతున్నదే.. ఇవాళ మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్

..మిగతా 2 లో



# విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్‌ఎస్ అవినీతి

- కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారి ఎంచుకుంటుందా?
- లేకపోతే సీఎం ఎందుకు స్పందించడం లేదు..
- బీజేపీ జాతీయ నేత, ఎంపీ లక్ష్మణ్ విమర్శలు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
2
శనివారం, 23.03.2024
హైదరాబాద్




# మరో ఇద్దరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల ప్రకటన

**మొదటిపేజీ తరువాయి**

ప్రతాప్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులతో సుధీర్ఘ చర్చల అనంతరం మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామి రెడ్డి అభ్యర్థిత్వాన్ని అధినేత ఖరారు చేశారు. కేసీఆర్ వల్లే నాకు రాజకీయ జీవితం : తనకు మెదక్ ఎంపీ సీటు కేటాయించినందుకు వెంకట్రామి రెడ్డి పార్టీ అధినేతకు ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టుక రాజకీయం కాదని, రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తిని కాదని పేర్కొన్న ఆయన, 10 సంవత్సరాలకు పైగా ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంలో తాను చూపిన చొరవ వల్లే ఇవాళ ఈ రాజకీయ జీవితం లభించిందని తెలిపారు.'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు మంచి అవకాశాన్ని కల్పించారు. 10 సంవత్సరాలకు పైబడి ఉమ్మడి మెదక్ జిల్లాలో పని చేసే అవకాశం నాకు లభించింది. 7 సంవత్సరాలు సిద్దిపేట జిల్లాలో పని చేశాను. ప్రజల ఆమోదం లేకుంటే ఒక అధికారి రెండు సంవత్సరాల కంటే ఎక్కువగా జిల్లాలో పని చేయలేరు. ప్రజావాణిలో నేను ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చాను. నా కృషిని గుర్తించి మాజీ సీఎం కేసీఆర్ నాకు రాజకీయ జీవితాన్ని కల్పించి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి, ఇవాళ మెదక్ అభ్యర్థిగా నన్ను ప్రకటించినందుకు కేసీఆర్‌కు, ఇతర ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామారెడ్డి

- **సౌమ్యుడు, ప్రజాసంబంధాలు చూసి గులాబీ బాస్ నిర్ణయం**
- **కేసీఆర్, హరీశ్ఇలాఖా కావడంతో గెలుపుపై దీమా**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామారెడ్డి పేరును బీఆర్ఎస్‌చీఫ్ కేసీఆర్‌ప్రకటించారు. ఈ తరుణంలో వెంకట్రామారెడ్డి నేపథ్యం గమనిస్తే.. ఉమ్మడి మెదక్ జిల్లాలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా, జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామారెడ్డి జిల్లాల పునర్విభజన తర్వాత సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. సిద్దిపేట కలెక్టర్‌గా ఉన్న సమయంలో ఆయన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వీర విధేయుడిగా కొనసాగారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుల్లో ఆయన ఒకరుగా మెలిగారు. కేసీఆర్ సూచనల మేరకు 2021 నవంబరులో కలెక్టర్‌గా వీఆర్ఎస్ తీసుకున్న వెంకట్రామారెడ్డి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా నియమితులయ్యారు. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వ కాలపరిమితి ఇంకా మూడున్నరేండ్లకు పైగా ఉన్నది. అయినా ప్రస్తుత పరిస్థితులలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పి.వెంకట్రామారెడ్డిని గురితప్పని నేతగా కేసీఆర్ బరిలో దింపారు. వెంకట్రామారెడ్డి కూడా మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేసేందుకు ఆది నుంచి ఇంట్రెస్ట్‌చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింటిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉండడం, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక సెగ్మెంట్ లలో తెలంగాణావాదం బలంగా ఉండడంతో పాటు పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ ముఖ్య నేత టి.హరీశ్‌రావులు ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండడం కలిసి వచ్చే అంశంగా ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన మెదక్ పార్లమెంట్ పరిధిలోని రామచంద్రాపురం మండలం తెల్లాపూర్‌లోని విల్లాలోనే నివాసం ఉంటున్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేయడానికి నిర్ణయించుకున్న ఆయన ఈ ఏడాది మొదటి నుంచే.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందరినీ కలుస్తూ.. వారితో సాన్నిహిత్యం పెంచుకుంటుండడం గమనార్హం.

**ఆర్థిక, ప్రజా బలం, మంచి మనిషిగా పేరు..**

ఆర్థికంగా బలంగా ఉండడంతో పాటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవడం వల్లే పి.వెంకట్రామారెడ్డిని కేసీఆర్‌బరిలో నిలిపినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ నాయకత్వం నియోజకవర్గ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని ప్రముఖ బిల్డర్లలలో ఒకటైన రాజ్‌పుష్పలో వెంకట్రామారెడ్డి కీలక భాగస్వామి. అందుకే ఆయన అభ్యర్థిత్వం వైపు పార్టీ నాయకత్వం మొగ్గు చూపినట్టు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికలంటే ఆ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఖర్చుకు వెనుకాడకూడదు. అందుకు వెనుకాడని వ్యక్తి అందుకే గులాబీ బాస్‌వ్యూహాత్మకంగా అడుగులు వేసినట్లు తెలుస్తోంది.

# రాజకీయ కక్షతోనే కేజ్రీవాల్ అరెస్ట్

- **తెలంగాణ జనసమితి చీఫ్ కోదండరాం**
- **గుజరాత్‌లో నేరాలు చేసినోళ్లకు క్షమాభిక్షలా?**
- **కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రొఫెసర్ విమర్శలు**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

లిక్కర్‌స్కాం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్ అరెస్ట్‌ను ఖండించారు. ఢిల్లీలోని గవర్నమెంట్‌స్కూళ్లను దేశానికి రోల్‌మోడల్‌గా నిలిపిన అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం రాజకీయ కక్షలో భాగమేనని ఆరోపించారు. గుజరాత్ లో నేరాలు చేసిన వారిని మాత్రం నిర్దోషులుగా క్షమాభిక్ష పెడుతున్నారని.. ఇలాంటి ఘటనలు దేశవ్యాప్తంగా జరగడం శోచనీయమంటూ కేంద్ర ప్రభుత్వం తీరును విమర్శించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో.. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'ఉద్యమ ఆకాంక్షలు, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ కర్తవ్యాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌తో కలిసి కోదండరామ్ హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు తీర్చిదిద్దాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని కోదండరాం అన్నారు. అధ్యాపకులు, యూనివర్సిటీ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాలని, అన్ని యూనివర్సిటీలకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని.. తెలంగాణ వస్తే విద్యారంగం అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారని తెలిపారు. ఆ దిశలో గత ప్రభుత్వం అడుగులు వేయలేదని విమర్శించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య నినాదానికే పరిమితం అయిందని ఆరోపించారు. విద్యను బలోపేతం చేసుకోడానికి విద్యార్థి సంఘాలు, మేధావులు సంఘటితం కావాలని ఆయన కోరారు.

# కవితకు బెయిల్ ఇవ్వలేం

**మొదటిపేజీ తరువాయి**

ఇవ్వలేమని, మొదట కింది కోర్టును ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ఆ స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉందన్న ధర్మాసనం త్వరితగతిన కేసు విచారణ చేపట్టాలని ట్రయల్ కోర్టుకు సూచనలు చేసింది. ఈ పిటిషన్‌లో రాజ్యాంగ ఉల్లంఘనకు సంబంధించిన అంశాలను లేవనెత్తినందున దీన్ని ఇప్పటికే దాఖలైన విజయ్ మదన్ లాల్ కేసుకు జతచేస్తున్నట్లు వెల్లడించింది. రాజ్యాంగ పరమైన అంశాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లోగా దీనిపై సమాధానం చెప్పాలని, ఆ తర్వాత మరో రెండు వారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని దర్యాప్తు సంస్థకు ఆదేశాలు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే..**

ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో తన అరెస్టు చట్టాల ఉల్లంఘనతో పాటు ప్రాథమిక హక్కుల హననం కిందికి వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహరించిందని తెలిపారు. తాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈడీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. అక్రమ నగదు ఆరోపణలకు దర్యాప్తు సంస్థ ఒక్క ఆధారాన్ని చూపలేదని, అరెస్టు ఉత్తర్వుల్లోని కారణాలు అవాస్తవాలని వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ విధానాన్ని ఆధారంగా చేసుకుని కేంద్రంలోని అధికార పార్టీ రాజకీయ వేధింపులకు గురి చేస్తోందని కవిత పిటిషన్‌లో వివరించారు.

# ప్రజాస్వామ్య చరిత్రలో ఇదో చీకటి రోజు

**మొదటిపేజీ తరువాయి**

అరెస్ట్ . అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఇండియా కూటమి నేతలంతా ఇప్పటికే కేజ్రీవాల్ అరెస్టును ఖండించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఈ అరెస్టును ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రులను ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేసుకొని అరెస్ట్ చేస్తున్నారని, ఇది చాలా దారుణమని విమర్శించారు. అదే సమయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేస్తున్న నాయకులు ఎవరైనా బీజేపీలో ఉంటే మాత్రం వారికి శిక్షపడదని ఆరోపించారు. ముఖ్యంగా ఇతర పార్టీలో ఉన్నప్పుడు దర్యాప్తు సంస్థలు వెంటబడతాయని... బీజేపీలో చేరిన తర్వాత ఎలాంటి శిక్ష ఉండదన్నారు. ఇలాంటి వైఖరిని ప్రజాస్వామ్యంపై తీవ్రమైన దాడిగా మమతా బెనర్జీ పేర్కొన్నారు.

కేసీఆర్ ఇండియా కూటమిలో లేరు. అయినప్పటికీ.. కేజ్రీవాల్ అరెస్టును ఖండించారు. జాతీయ రాజకీయాలపై ప్రస్తుతం కేసీఆర్ ఎలాంటి ఆలోచనలు చేయడం లేదు. లోక్ సభ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఐఏఎస్ పీ వెంకట్రామిరెడ్డిని బరిలో దించుతున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. భువనగిరి, నల్లగొండ, సికింద్రాబాద్, హైదరాబాద్ ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. త్వరలోనే ఈ నాలుగు స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు.





# హైదరాబాద్ శివారులో .. భారీగా డ్రగ్స్ స్వాధీనం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తీగ లాగితే డొంక కదిలింది. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన డ్రగ్ కంట్రోల్ (డీసీ) అధికారులు ఏళ్ల తరబడి సాగుతున్న డ్రగ్స్ దందాను బట్టబయలు చేశారు. ఐడీఏ బొల్లారంలో ఉన్న పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో డ్రగ్ కంట్రోల్ అధికారులు శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో భయంకర విషయాలు వెలుగుచూశాయి. పదేండ్లుగా సంస్థ నుంచి విదేశాలకు భారీ మొత్తంలో డ్రగ్స్ ఎగుమతి అవుతున్నట్లు తేల్చారు. విదేశాల్లో భారీ డిమాండ్ ఉన్న మెఫీడ్రిన్ డ్రగ్ తయారీని అధికారులు గుర్తించారు. మెపిడ్రిన్ 2ఎంఎంసీ, 3 ఎంఎంసీ పౌడర్‌ను ఏకంగా.. 90కిలోల డ్రగ్స్ సీజ్ చేశారు. వాస్తవానికి డ్రగ్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధిత సైకియాట్రిక్ పదార్థాల జాబితాలో పెట్టింది. నిషేధిత డ్రగ్ అని తెలిసినా పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ వాటిని తయారుచేసి యూరప్ దేశానికి ఎగుమతి చేస్తుంది. మార్కెట్లో దీని విలువ తొమ్మిది కోట్ల రూపాయలుగా అంచనా వేస్తున్నారు. యూరప్ కంట్రీస్‌లో ఈ డ్రగ్‌కు డిమాండ్ ఎక్కువ. మెపిడ్రిన్‌ను వివిధ పద్ధతుల్లో శరీరంలోకి ఎక్కించవచ్చు. ఇంజిక్షన్ రూపంలోనూ తీసుకోవచ్చు, పౌడర్‌ను సిగరెట్ పేపర్లో ఎక్కించి పీల్చుకోవచ్చు. బాడీని స్పీడ్‌గా అలర్ట్ చేసే సామర్థ్యం ఈ డ్రగ్‌కు ఉంది. అయితే మోతాదుకు మించి తీసుకుంటే మాత్రం ప్రాణానికే ప్రమాదం. ఈ డ్రగ్ ప్రమాదకర స్థితిని గుర్తించిన కేంద్రం అందుకే నిషేధిత జాబితాలో ఉంచింది. అదే సమయంలో ఈ డ్రగ్‌ను తయారీ, ఇతర దేశాలకు ఎగుమతి కూడా చట్టరీత్యా నేరం. అన్నీ తెలిసినా పీఎస్ఎన్ మెడికేర్ పదేళ్లుగా డ్రగ్ తయారుచేస్తోంది.యూకేకి చెందిన కొందరు వ్యక్తులు అధిక మొత్తంలో ఈ డ్రగ్ వాడటంతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయి. విదేశాలకు అధిక మొత్తంలో ఎగుమతి అవుతున్న డ్రగ్ గురించి ఇంటర్‌పోల్ అధికారులు శోధించడంతో గుట్టు మొత్తం బయటపడింది. సంస్థ నడుపుతున్న డైరెక్టర్ కస్తూరి రెడ్డిని డ్రగ్ కంట్రోల్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి

- **కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారి ఎంచుకుంటుందా?**
- **లేకపోతే సీఎం ఎందుకు స్పందించడం లేదు..**
- **బీజేపీ జాతీయ నేత, ఎంపీ లక్ష్మణ్ విమర్శలు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడిందని ఎంపీ డాక్టర్‌లక్ష్మణ్‌ఆరోపించారు. శుక్రవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్టీపీసీలో చవకగా వచ్చే విద్యుత్‌ను కాదని కమీషన్ కోసమే ఇతర సంస్థల నుంచి గత బీఅర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేసిందని ఆరోపించారు. గతంలో బీఆర్‌ఎస్‌విద్యుత్ అవినీతిపై రేవంత్ ఆరోపణలు చేశాడన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టాక రేవంత్ ఎందుకు స్పందించడం లేదని, ఎన్టీపీసీ తో పీపీఎల్‌కుదుర్చుకోవడానికి కాంగ్రెస్ ముందుకి ఎందుకు రావడం లేదు? అని లక్ష్మణ్‌ప్రశ్నించారు. చవక విద్యుత్ కాదని కమీషన్ కోసం బీఆర్ఎస్ బాటలో కాంగ్రెస్ నడవాలని చూస్తుందా? అని ఆయ వ్యాఖ్యానించారు. వేసవి ఇప్పుడిప్పుడే మొదలైంది..అప్పుడే కరెంట్ కోతలు స్టార్ట్ చేశారని, పగలు కరెంట్ లేక రాత్రి మోటార్ ఆన్ చేయడానికి వెళ్లి రైతులు పాము కాటుకు బలవుతున్నారన్నారు. అంతేకాకుండా..'సీఎం రేవంత్ ఎన్నికల వేళ పీసీసీ అధ్యక్ష అవతారం ఎత్తుతా అని మాట్లాడుతున్నారు.. సీఎం రేవంత్ నీవు గేట్లు తెరిచి రాజకీయం చేస్తే కరెంట్ సంగతి ఎవరు చూడాలి? బీఆర్ఎస్ పీపీఎల్ అక్రమాలు వెలిక్కి తీస్తామని అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పారు.. ఇప్పుడు చర్యల ఊసే తీయడం లేదు.. సీఎం వాటాదారుల నుంచి అక్రమ సొమ్ము పంచుకునేందుకు ఆలస్యం చేస్తున్నారా? పీపీఎల్‌చేసుకోవడానికి ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? కాంగ్రెస్ అవినీతి పరులతో చెట్టపట్టాల్‌వేసుకోవడం పట్ల ప్రజలకు అనుమానం కలుగుతోంది. పీసీసీ ప్రెసిడెంట్‌గా రాజకీయం చేస్తూ.. అభివృద్ధిని గాలికి వదిలేస్తారా ? కేజ్రీవాల్ మద్యం వ్యాపారంలో అవినీతి చేయకపోతే విచారణకు ఎందుకు హాజరు కాలేదు? కేజ్రీవాల్‌కి 9 సార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణ వెళ్లకుండా ఎందుకు తప్పించుకున్నారు? కేజ్రీవాల్ అరెస్ట్ విషయంలో కోర్టు జోక్యం చేసుకోనని చెప్పి.. చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చింది. రాహుల్ గాంధీకి ఇండియన్ డెమోక్రసీ మీద విలువ లేదు. రాహుల్ గాంధీ ఎప్పటికీ అప్పుడు దేశం పట్ల , మోడీ విషం వెళ్లగక్కుతూనే ఉన్నారు. అకౌంట్లు ఫ్రీజ్ చేస్తే కాంగ్రెస్‌కి ఉలుకెందుకు? కాంగ్రెస్ హయాంలో లెక్కా పత్రం లేకుండా విరాళాలు తీసుకున్నారు. ఇప్పుడు లెక్కలు ఉన్నాయి.' అని ఆయన వ్యాఖ్యానించారు.

# బీజేపీకి 'బీ' టీమ్ లీడర్‌గా రేవంత్

**మొదటిపేజీ తరువాయి**

గాంధీ కూడా చెప్పారని హరీశ్‌రావు అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోదీ ప్రభుత్వం తమకు అనుకూలంగా మార్చుకుందని.. లిక్కర్ స్కామ్ పేరుతో రాజకీయ వేధింపుల కోసం వాడుకుంటున్నదని తాము ఆరోపించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు తమ వాదనను ఏఐసీసీ కూడా బలపరిచిందని తెలిపారు. లిక్కర్ స్కామ్ అనేది ఒక కుట్ర అని.. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెడుతుందని ఏఐసీసీ నేతలు విమర్శించారని చెప్పారు. అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆరోపించారని తెలిపారు.కానీ.. రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏఐసీసీ నాయకులు మాట్లాడిన దానికి విరుద్ధంగా పూర్తి మాట్లాడుతున్నారని విమర్శించారు.లిక్కర్ స్కామ్ జరిగిందని.. అందులో నిందితులను అరెస్టు చేయడం ఆలస్యమైందంటూ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదని, ఆరెస్సెస్ భావజాలం నిండి ఉన్న మోదీ మనిషి అని తాము ముందు నుంచీ చెప్తున్నామని, అది ఇప్పుడు అదే నిజమని తేలిందని అన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉన్న విషయం కూడా మరిచిపోయినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. కేవలం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ తరఫున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# పీడీ యాక్ట్ అరెస్ట్‌లకు గుడ్డిగా ఓకే చెప్తరా?

**విశాల భారతి, న్యూఢిల్లీ:**



దోపిడీలు చేస్తున్నారన్న కారణంతో నల్గొండ జిల్లాకు చెందిన నేనావత్ బుజ్జి, మునావత్ చందులను 'ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్'(పీడీ) యాక్ట్ కింద రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మాడ్గుల్ పోలీసులు అరెస్ట్‌చేయడం సరికాదని సుప్రీంకోర్టు గురువారం తీర్పు చెప్పింది. పీడీ యాక్ట్ కింద చేసిన అరెస్ట్‌లకు ఓకే చెప్పిన సలహా మండలి(అడ్వయిజరీ బోర్డు) పనితీరును సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డీవై చంద్రచూడ్, జడ్జిలు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన బెంచ్‌సీరియస్‌అయ్యింది. బుజ్జి, చందుల అరెస్ట్‌కు అనుకూలంగా టీజీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'సలహా మండలి పోలీసులు చేసే ముందస్తు అరెస్ట్‌లకు ఆమోదముద్ర వేసే రబ్బర్ స్టాంప్ కాదు. ఇలాంటి నిర్బంధ ఉత్తర్వులు రివ్యూ కోసం సలహా మండలి ముందుకు వచ్చినప్పుడు.. క్రియాశీల పాత్ర పోషించి సదరు అరెస్ట్ చట్ట స్ఫూర్తికి గాని, కోర్టులు నిర్దేశించిన న్యాయసూత్రాలకు గాని వ్యతిరేకంగా ఉందా? లేదా? అన్నది చూడాలి. ఒకవేళ అలా ఉంటే నిర్బంధ ఉత్తర్వులు చెల్లవని స్పష్టంగా చెప్పాలి. ముందస్తు నిర్బంధం అన్నది క్రూరమైన చర్య. అధికారాలను ఇష్టానుసారంగా ఉపయోగించుకొని నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసే విధానాన్ని మొగ్గలోనే తుంచేయాలి. కేవలం అధికారుల కోణంలో కాకుండా చట్టపరంగా అలాంటి నిర్బంధం అవసరమా? అన్నది పరిశీలించాలి. నిర్బంధ ఉత్తర్వులను కోర్టుల తరహాలో సూక్ష్మంగా పరిశీలించడానికే సలహా మండలి సభ్యులకు హైకోర్టు జడ్జిగా నియమితులు కావడానికి ఉండే అర్హతలు ఉండాలని చెప్పారు. అందువల్ల బోర్డు ముందు ఎప్పుడు ముందస్తు నిర్బంధ ఉత్తర్వులు ఉంచినా అందులోని ప్రతి కోణాన్ని పరీక్షించాలి.

డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల గురించి పట్టించుకోకుండా.. నిర్బంధానికి తగిన కారణం ఉందని చెబితే సరిపోదు. నిర్బంధ ఉత్తర్వు కోర్టు విచారణలో నిలుస్తుందా? లేదా? అన్నది చూడాలి. నిందితులను నిర్బంధించే అధికారుల సంతృప్తిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడానికే పరిమితమైతే సలహా మండలిలో హైకోర్టు న్యాయమూర్తులు, వారికి సమాన అర్హతలున్న సభ్యులు ఉండీ ఏం ప్రయోజనమో అర్థం కావడం లేదు. సలహా మండలి ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.. ఏ వ్యక్తినీ యాంత్రికంగా, చట్టవ్యతిరేకంగా నిర్బంధించకూడదన్నదే. రాజ్యాంగబద్ధమైన రక్షణ సంస్థ అయిన బోర్డు క్రియాశీల పాత్ర పోషించాలి. నిర్బంధించే అధికారులు, ప్రభుత్వం, నిర్బంధితుల హక్కుల మధ్య అది రక్షణ కవాటంలా పనిచేయాలి. నిర్బంధ ఉత్తర్వులను యాంత్రికంగా ఆమోదించడం కాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(4)లో పేర్కొన్న విషయాలను మనసులో పెట్టుకొని పనిచేయాలి. అందువల్ల ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్‌కింద ఏర్పాటైన సలహా బోర్డులు తమ పరిశీలన కోసం వచ్చిన డిటెన్షన్ ఉత్తర్వులపై నిర్దిష్టమైన అభిప్రాయం చెప్పేముందు వాటిని అన్ని కోణాల్లో లోతుగా సమీక్షించాలి'' అని సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ.. ఇద్దరు అప్పీల్‌దారులనూ వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

# కేజ్రీవాల్‌కు 6 రోజుల ఈడీ కస్టడీ

**మొదటిపేజీ తరువాయి**

ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం వల్ల ఎన్నికలతోపాటు ప్రజాస్వామ్యంపై ప్రభావం పడుతుంది. ఎన్నికల సంఘాన్ని జోక్యం చేసుకోవాలని కోరాం. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో సిట్టింగ్ సీఎం అరెస్ట్ కావడం ఇదే తొలిసారి. అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ ఖాతాలు స్తంభించపోయాయి. ప్రతిపక్ష నేతలపై ఏజెన్సీల దుర్వినియోగానికి ఆధారాలు ఇచ్చాం. డీజీపీ, సెక్రటరీలను మార్చిన ఎన్నికల సంఘం, ఏజెన్సీలను ఎందుకు నియంత్రించడం లేదు?" అని సింఘ్వీ ప్రశ్నించారు.



# ఐలమ్మ విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన .. దుండగులను కఠినంగా శిక్షించాలి

- **ఐలమ్మ సంఘం చైర్మన్ నాగిళ్ల శంకర్**

**విశాల భారతి, సిటీ బ్యూరో:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జ్యోతి నగర్ దోబీ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన దుండగులను గుర్తించాలని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రచయిత నాగిళ్ల శంకర్ డిమాండ్‌చేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచిగా నిలిచి, తెలంగాణ ప్రత్యేక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఐలమ్మ విగ్రహం ఎత్తుకెళ్లడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ కన్వీనర్ కొలుకులపల్లి రాధిక, పగిళ్ల సందీప్, అయితరాజు లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గొప్ప మహనీయురాలికి అవమానం జరగడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో కూడా ఐలమ్మ విగ్రహాలను దుండగులు ఎన్నో సార్లు ధ్వంసం చేసినా వారిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం మారకూడదని కోరారు. వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రను చెరిపేస్తే చెరిగిపోయేది కాదని, సదరు దుర్మార్గులు గుర్తించాలన్నారు. వెంటనే దుండగుడు ఎంతటి వారైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. వారిపై తగు చర్యలు తీసుకొని మళ్లీ అదే స్థానంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని డిమాండ్‌చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily

శనివారం,
23.03.2024
హైదరాబాద్



# పేకాట రాయుళ్లు అరెస్ట్

**ఆర్మూర్, విశాలభారతి:**
బోధన్ నియోజకవర్గంలోని రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చందూర్ గుండ్ల వాగు ప్రాంతంలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను శుక్రవారం నిజామాబాద్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5500 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కొరకు రుద్రూర్ ఎస్సై అప్పారావుకు అప్పజెప్పారు



# పిల్లలమర్రి లో ముగిసిన అధ్యయనోత్సవాలు

- శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సూర్యాపేట, విశాలభారతి:**
సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ రాజబాబు రెడ్డి వెల్లడించారు. శుక్రవారం యజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో పరమపదోత్సవాలు నిర్వహించగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు ముగిశాయి. రాత్రి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల మండల కేంద్రంలో ఘనంగా పోషణ మహోత్సవాలు

**దేవరుప్పుల విశాలభారతి:**
పోషణ మహోత్సవ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ హాల్లో ఘనంగా నిర్వహించారు. పోషణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరయ్యారు. సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలు వెయ్యి రోజులు ప్రాముఖ్యత అందుబాటులో ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ఐరన్ ఎక్కువగా లభించే పల్లీలు, నువ్వులు, బెల్లం, ముఖ్యంగా చిరుధాన్యాలు తీసుకోవాలి. పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు తప్పకుండా తల్లి పాలు పట్టించాలి, అప్పుడే పిల్లలకు ఆరోగ్యంగా ఎదుగుదల ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ శ్రీదేవి, అన్వర్ ఉన్నిసా, రాధిక, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.



# మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కులేదు
- గెలుపుకోసం ప్రజా సైన్యం సిద్ధం
- దమ్ముంటే ఆపు అని రేగాకి సవాలు విసిరిన బోడ రమేష్

**పినపాక, విశాలభారతి:**
ప్రజాప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పని ప్రభుత్వమని భద్రాద్రి కాంగ్రెస్ కమిటీ సభ్యులు బోడ రమేష్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 100రోజులు మాత్రమే అయ్యిందని ఈవంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో 4 ఇప్పటికే విజయవంతంగా అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇక మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి కర్రుకాల్చి వీపంత వాతలు పెట్టారో ఆ వాతలకు అడ్రస్ గల్లంతైయ్ పాత్తా లేకుండ నియోజకవర్గంలో మరియు జిల్లాలో కూడా లేకుండా పరారైన నాయకుడు బిళ్ళరంగా అని ఆయన రేగ కాంతారావు పై విరుచుకు పడ్డారు. రేపు జరగపోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ సైన్యంగా కదలడానికి,కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి ఇప్పుడు వేరే పార్టీలోకి జారి, గడిచిన 10 ఏళ్ల కాలంలో పినపాక నియోజక వర్గంలో నువ్వు చేసిన అభివృద్ధి ఎక్కడుందో చూపెట్టాలని కన్న తల్లి లాంటి పార్టీని విమర్శించే హక్కు మీకు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రజా సైన్యం సిద్ధం దమ్ముంటే ఆపుని హెచ్చరించారు.
ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్, మైనారిటీ అధ్యక్షులు. ఎస్.కె మాదర్ సాహెబ్, కాంగ్రెస్ నాయకులు మురళి, బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట,విశాలభారతి:**
యాసంగి ధాన్యం చేతికి వచ్చినందున అన్ని గ్రామాల్లో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వరి సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా రైతులు ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో గిట్టుబాటు ధర లభించక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి చేలు ఎండిపోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్ పెట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన బోనస్ కూడా ఈ రబి లో ఇవ్వాలని కోరారు. జిల్లాలో అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలలో అద్దె బోర్లా ద్వారా ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న చేతి పంపులను వెంటనే రిపేరు చేయాలని కోరారు. దళిత వాడలు, గిరిజన తండాలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో వేలాది ఎకరాలలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న పట్టించుకున్న నాధుడే లేడని
ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# ఫిరాయించినోళ్లపై చర్యలు తీసుకోండి

– మండలి చైర్మన్ గుత్తాకు బీఆర్ఎస్ ఫిర్యాదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డిపై బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు పార్టీ ఫిరాయించిన ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెస్ ప్రభాకర్, యాదవరెడ్డి శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేశారు. స్థానిక సంస్థల కోటాలో బీఆర్ఎస్ పార్టీపై గెలిచిన పట్నం మహేందర్ రెడ్డి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరారని, ఇది ప్రజాప్రతినిధ్య చట్టానికి విరుద్ధమని, వారిపై అనర్హత వేటు వేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను చైర్మన్‌కు సమర్పించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



# రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

- సిపిఎం మండల పార్టీ కార్యదర్శి ఎస్ కే యాకుబ్

**గరిడేపల్లి విశాలభారతి :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిందని ఇంతవరకు మాఫీ చేయలేదని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.అలాగే వరికి మద్దతు ధర కింటాకి 2800 రూపాయలు చొప్పున ఇచ్చి,మిల్లర్లు రైతులని ఇబ్బంది పెట్టకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు సాగర్ నీరు రాకపోవడం వలన ఎకరానికి 30 నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి బోర్లు,బావులు తీయించి నాటు వేసిన తర్వాత చివరి దశకు రాకముందే భూగర్భ జలాలు 205 అడుగులు లోతుకుపోయిన మూలాన బోర్లన్ని ఫెయిల్ అయిపోయి పంట చేతికి రాక రైతులు నష్టపోయారన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకోకపోవడం వలన ప్రతిపక్షంలో కూడా కూర్చునే పరిస్థితి లేకుండా పోయారు పోయారన్నారు. ప్రభుత్వాలు రైతులు,కార్మికులు, ఉద్యోగుల పట్ల శ్రద్ధ వహించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పంట ఎండిపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి శ్రీనివాస్,జుట్టు కొండ వెంకటేశ్వర్లు,నారాయణ,మాజీ సర్పంచ్ రామ్ సైదులు, దోసపాటి భిక్షం,బొమ్మకంటి అంకయ్య,తుమ్మల సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాకు తెరుచుకున్న గేట్లు

- కాంగ్రెస్ 100 రోజుల పాలన
- పెద్ది అక్రమ ఇసుక రవాణాకు వేసిన బ్రేకులు

**దేవరుప్పుల,విశాలభారతి:** దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక దందా మూడు పువ్వులు ,ఆరు కాయలుగా నిరంతరంగా కొనసాగింది.రాత్రిళ్ళు మండలకేంద్రం నుంచి ఇతర మండలాలకు ఇసుకను తరలించి వేలల్లో దండుకునేవారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చని యువకులు ఎక్కువగా ఈ దందాకు అలవాటు పడుతున్నారు.ఈ దందాలో ఎక్కువగా 20 నుండి 30 సంవత్సరాలలోపు యువకులే. రాత్రి పగలు తేడాలేకుండా కొనసాగిస్తూ మద్యం, మత్తు పదార్థలకు(గంజాయి)బానిసై యువత చెడిపోతుండడం అనడానికి ఇదొక నిదర్శనం. అందులో భాగంగానే ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో ఇక ఇసుక బకాసురులు పులిలా తిరిగేవాళ్లు పిల్లిలా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలం నుంచి అక్రమంగా ఒక్క ఇసుక ట్రాక్టర్ ను పోయినని తెలిపిన మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఇచ్చిన మాట ప్రకారమే అక్రమార్కులకు చెక్ పెట్టీ వాగునుంచి ఇసుకను తరలించే ట్రాక్టర్లు బయటికి పోకుండా,వాగులోకి రాకుండా బాటకు అడ్డంగా గొయ్యి తీయించాడు. అంతేకాకుండా ఎక్కడ అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు తరలిస్తున్న సమాచారం తెలుసుకొని అక్రమార్కులకు చెక్ పెట్టాడు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం100రోజుల పాలనలో ఒక్క ఇసుక ట్రాక్టర్ కూడా ఇతర మండలాలకు పోనియలేదు. గ్రామస్తుల మనసులో నాయకుడంటే పెద్దిలా ఉండాలని అనుకున్నారంతా. ఎప్పుడైతే పెద్దిని మండల అధ్యక్షుడి పదవిని నియోజక వర్గ నాయకురాలు ఝాన్సిరెడ్డి తొలగించిందో అప్పటినుండి పెద్దికి అండగా పోరాటం చేస్తూనేఉన్నారు. 'పెద్ది కావాలి..మళ్ళీ రావాలి. అని నినాదాలతో మహిళలు సైతం ఆయనకోసం రోడ్డెక్కారు.అంతే కాకుండా ఓ అభిమాని ఏకంగా సెల్ టవర్ ఎక్కి 'పెద్దిని తీసేస్తే దూకి చస్తానని..పెద్ది కోసం నా ప్రాణాలైనా ఇస్తానని. తెలిపిన సంగతి అందరికి తెలిసిందే. 'కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించి,పోరాటం చేసిన నాయకుడికి ఇలాంటి దుస్తితి ఎదురైందని' అనుకుంటున్నారంతా. మహిళలైతే మాకు మేడం ఎవరో తెలియదు. మేము మేడాన్ని ఎప్పుడూ చూడలేదు. మా నాయకుడు పెద్దిని చూసే ఓట్లు వేశామని. తెలిపారు. ఇదంతా ఒకెత్తయితే పెద్ది ఉన్నంత సేపు మౌనంగా ఉన్న ఇసుక బకాసురులు ఎప్పుడైతే పెద్దిని అధ్యక్ష పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందో అప్పటి నుండి ఇసుకను తోడేస్తున్నారు. ఇంకేం జరుగుతుందోనని, ఇంకేం చూడాలోనని వేచి చూస్తున్నారంత

# లక్ష్య సాధన కోసం త్యాగాలు తప్పవు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తన రాజకీయ ప్రస్థానంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు మిమ్మల్ని బాధపెట్టి ఉండవచ్చని శ్రేయోభిలాషులను ఉద్దేశించి నాగర్‌కర్నూలు పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఒక ఉన్నతమైన లక్ష్య సాధన కోసం కొన్ని త్యాగాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా.. తన మీద సోషల్‌మీడియా వేదికగా కొన్ని శక్తులు (కొంతమంది ఆప్తులతో సహా) తీవ్రమైన దాడి చేశాయని.. ఇంకా చేస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనాగరికమైన దాడులు తనకు కొత్త కాదని తెలిపారు. పేద ప్రజల జీవితాలను సమూలంగా మార్చాలన్న లక్ష్యం నుంచి తనను ఈ చిల్లర రాజకీయాలు దూరం చేయలేవని స్పష్టం చేశారు. తన మీద నమ్మకంతో నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించినందుకు కేసీఆర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఇన్నాళ్లూ పీడిత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేశానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీ

- దుబ్బ రాజశేఖర్ గౌడ్ బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు



**దేవరుప్పుల, విశాలభారతి.** దేవరుప్పుల మండలంలోని వాన కొండయ్య గుట్ట(దేవుని గుట్ట) క్వారీ పనులకు,దేవరుప్పుల మండలం,రాజీవ్ నగర్,దేవరుప్పుల దాదా సాహెబ్ గ్రామాల నుండి పెద్ద వాగులో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దుబ్బా రాజశేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే దేవరుప్పులలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంటామని చెప్పిన పాలకుర్తి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఇప్పుడు గెలిచాక అక్రమ ఇసుక రవాణాకు మద్దతు తెలుపుతుందని,ఎమ్మెల్యేగా గెలిచి 100 రోజుల పూర్తయినా దేవరుప్పుల మండల ప్రజలకు ఒరిగిందేమి లేదని, అంతే కాకుండా దేవుని గుట్ట క్వారీ పనులకు, అక్రమ ఇసుక రవాణాకు తెరలేపడం సిగ్గుచేటని,దేవరుప్పుల మండలంలో ఇలాగే అక్రమ ఇసుక రవాణా కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటిపోయి పెద్దవాగు పరివాహ ప్రాతంలో వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని,వందలాది రైతు కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆయన మండిపడ్డాడు.



# ఆదివాసీ గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ఉమేష్ చంద్ర నగర్ కు తాగునీరు అందించిన ఎంపీఓ

**పినపాక, విశాలభారతి:**
పినపాక మండలంలో గల ఎనిమిది వలస ఆదివాసి గ్రామాలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల ఉమేష్ చంద్ర నగర్ వలస ఆదివాసి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పర్యటించారు. గత 15 సంవత్సరాలుగా నెలకొని ఉన్న తాగునీటి సమస్యను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్‌ద్వారా తెలుసుకున్న ఆయన ఆ ప్రాంతానికి అనేకమార్లు వెళ్లి వారికి తాగునీరు అందించారు. అక్కడ వారు స్వయంగా ఏర్పాటు చేసుకున్న బాలల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను స్వయంగా అందజేశారు. అంగన్వాడి నుండి పౌష్టికాహారం అందేలా చర్యలు చేపడతామని ప్రతినెల అందేలా చూస్తామని తెలియజేశారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కనీసం విద్యుత్ దీపాలు కూడా లేకపోవడంతో రెండు సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. బ్లీచింగ్ పనులు సైతం ప్రతిరోజు చేపడతామని హాయ్ నీ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై స్పందించిన అధికారి ఇంతవరకు ఎవరూ లేరని సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చి సమస్యలు నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నానని ఇటువంటి అధికారి మండలంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. సుమారు 5 కిలోమీటర్లు నడిచి గ్రామాలు చేరుకొని సమస్యలు వింటున్న అధికారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పిట్టతోగు గ్రామంలో సైతం సమస్యను పరిష్కరిస్తామని ఎంపీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, గ్రామ పెద్ద రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమ మద్యం పట్టివేత

- ఎస్సై జయన్న వెల్లడి

**వనపర్తి, విశాలభారతి:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని సాయి నగర్ కాలనీ లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న పట్టణ ఎస్ఐ జయన్న తోపాటు టౌన్ రెండవ రామరాజు ఎస్సై, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించి 34 ,375 లీటర్ల మధ్య అని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, సాయి నగర్ కాలనీకి చెందిన జల్లు వెంకటేశ్వర్లు ఈ మధ్యమ వ్యాపారని ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ పద్ధతిలో విక్రయిస్తున్నాడని రహస్య సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని ఎస్సై తెలిపారు, ఈ మధ్యమంలో బీరు సీసాలతో పాటు విస్కీ బాటిల్స్ ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, ఇలా కేంద్రంలో ఎవరు అక్రమంగా మధ్యమంగానే మత్తు పదార్థాలకు సంబంధించిన గుట్కా పాన్ మసాలా వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు,




## ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, విశాల భారతి:**ఎస్ఆర్పి ఏరియాలోని ఎస్ఆర్పి రన్నింగ్ లైన్ లో సత్యనారాయణ, అనే కార్మికునికి ప్రమాదం జరిగింది. మందమరి ఏరియా స్టోర్స్ లో ప్రమాదవశాత్తు కర్రే రాజు అని కార్మికుడు చనిపోయి వారం రోజులు కాకముందే ఎస్ఆర్పి వన్ ఇంక్లైన్లో ప్రమాదం జరిగి సత్యనారాయణ అనే రూఫ్లేసర్ పుల్లి ని శుభ్రం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాళ్లు పులిలో ఇరుక్కుపోయి రెండు కాళ్లు తెగిపోయాయి అని టీఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మనిరం సింగ్ తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తి పై ఉన్న ప్రేమ, కార్మికుల ప్రాణాల మీద లేదని సేఫ్టీ నీ గాలికి వదిలేయడం వలన వారి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు. వరుస ప్రమాదాలు జరగకుండా డీజిఎంఎస్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, సింగరేణి యాజమాన్యం మార్చి నెల ముగుస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ప్రొడక్షన్ పై టార్గెట్ మీద శ్రద్ధ చూపడంతో సేఫ్టీని నిర్లక్ష్యం చేయడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా సింగరేణి సి అండ్ ఎం డి రక్షణ చర్యలు తీసుకోవాలని టి ఎన్ టి యు సి నాయకులు టి మణిరామ్ సింగ్, సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సింగరేణి కాలరీస్ ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, కె భూపతి ఎండి పాషా తదితరులు హెచ్చరించారు.




## మ్యూరల్ ఆర్ట్ ద్వారా బొమ్మలు గీయడం అభినందనీయం

**షాబాద్, విశాల భారతి:**ప్రభుత్వ పాఠశాల గోడలపై మ్యూరల్ ఆర్ట్ ద్వారా రంగు రంగుల బొమ్మలు గీయడం అభినందనీయం అని వెల్సషన్ ఆర్ అండ్ డి హెడ్ రీతంరే, వెల్స్పన్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ ప్రాదమిక పాఠశాలల్లో వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల గోడలపై మ్యూరల్ ఆర్ట్ ద్వారా రంగు రంగుల బొమ్మలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బొమ్మల ద్వారా చదువు సులువుగా నేర్చుకోవచ్చని చెప్పారు. ఉయ్ వాలంటీర్ అనే కార్యక్రమంలో భాగంగా 80 మందికి పైగా వెల్ప షన్ ఫోరింగ్, ఆడ్యాన్స్ టైక్స్టైల్స్ సిబ్బంది పాల్గొని, పాఠశాల విద్యార్థులను ఆకర్షించే విదంగా వివిధ రంగుల చిత్రాలను గోడలపై గీశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, హెచ్ఎల విజయశ్రీ.. వెల్స్సన్ ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర భద్రయ్య, సిబ్బంది సునంద పూజ. రుతుజా, పర్మేందర్ సంగ్, వెంకటేష్, రవి, గ్రామస్తులు తదితరులున్నారు



## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత

**కల్వకుర్తి, విశాల భారతి:**కల్వకుర్తి మండల పరిధిలోని సుద్దకల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో రాఘవేందర్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా క్లాస్ మెంట్ క్లబ్ సభ్యులు రాఘవేందర్ మాట్లాడుతూ జల దినోత్సవం సందర్భంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు క్లాస్ మెంట్ క్లబ్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో దేవాపూర్ కి చెందిన గొట్ల సౌజన్యసంజీవ్ పుత్రిక ధన్విక మొదటి జన్మదినం పురస్కరించుకొని బెల్లంపల్లి రాంజీ గోల్డ్ విద్యార్థులకు, అమ్మ అనాధ ఆశ్రయం పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం దేవాపూర్ కి చెందిన సంజీవ్ మాట్లాడుతూ తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో తన పుత్రిక ధన్విక జన్మదిన వేడుకలు ఘనంగా ఇలాంటి చోట్ల నిర్వహించినందుకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్ల ఎల్లయ్య, లింగయ్య, పెంకర సతీష్, అఖిల, కసాడి చంద్రయ్య, కత్తుల సమ్మయ్య, కసాడి రమేష్, కసాడి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ పై దాడి

**ఆర్మూర్, విశాల భారతి:**బెల్ట్ షాప్ పై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉన్న మద్యంను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. డిచ్పల్లి మండలంలోని లింగి తాండ గ్రామంలో శుక్రవారం నిజామాబాద్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఏసీపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య తన సిబ్బందితో బెల్ట్ షాప్ పై మెరుపు దాడి చేసి 31 లీటర్లు, 9 60 ఎం.ఎల్ లిక్కర్ ను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం పోలీసులకు అప్పగించారు.





## హత్య కేసులో జీవితకాల కారాగార శిక్ష

- మంత్రాల నెపంతో హత్య చేసిన నిందితులు
- జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల సంచలన తీర్పు

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్న బొనికే భారతిని దారుణంగా 2018లో మంత్రాలు చేస్తున్నదనే నెపంతో దారుణంగా హత్య చేశారు. అదే కాలనీలో నివాసం ఉంటున్న చిత్ర అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో మంత్రాలు చేస్తున్నదని అపోహ పెంచుకొని భారతి తనకు చేతబడి చేయడం వలన అనారోగ్యంగా అవుతుందని తన సమీప బంధువులకు వివరించింది. భారతిని చంపేందుకు కుట్ర పన్ని మృతురాలి ఇంట్లోకి చోరబడి కత్తితో గొంతు కోసి అతి దారుణంగా హత్య చేశారు. మృతురాలి చెవులకు ఉన్న బంగారు ఆభరణాలు బంగారు చైను సుమారు 24 గ్రాముల బంగారం దొంగిలించారు. అప్పటి ఎస్సై రాఘవేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఇట్టి కేసులో నిందితులు A1 తోకల చిత్ర, A2 బంటు వెంకటేష్, A3 పందిర్ల రాజేందర్ గౌడ్, A4 బట్టు రంజిత్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. విచారణ అనంతరం చార్జి షిట్ వేయగా కోర్టులో పరిశీలించి జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల సంచల తీర్పు ఇచ్చారు. అనంతరం నలుగురు నేరస్తులకు శుక్రవారం జీవితకాల శిక్ష విధించారు. ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 3000 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులు నేరస్తులకు శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన ఆర్మూర్ ఏసిపి బసవ రెడ్డి, ఎస్ హెచ్ ఓ రవికుమార్, నిజామాబాద్ కమిషనర్ కల్మేశ్వర్ అభినందించారు.



## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సురేందర్

**భీమదేవరపల్లి, విశాల భారతి:**భారత రాష్ట్ర సమితి భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా మండల సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నివాసంలో శుక్రవారం ఎన్నికైనట్లు పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే కి మండల జడ్పీటీసీ వంగ రవీందర్, కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తానని సురేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై శుక్రవారం బాబాపూర్ గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ అశోక్ మాట్లాడుతూ బ్యాంకు నుంచి సొమ్మును కొల్లగొట్టడానికి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడిగితే ఇవ్వవద్దని సూచించారు. అలాగే ఆన్లైన్ గేమ్స్ ద్వారా మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మొబైల్ ఫోన్లోకి అనవసరపు లింకులు వచ్చినప్పుడు ఓపెన్ చేయకూడదని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మట్ వాడాలని,సీసీ కెమెరాల ఉపయోగాల గురించి వివరించారు. ఏదైనా సమస్య ఉంటే డయల్ 100కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, గంగాధర్, జలపతి, భీక్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**వేములవాడ, విశాల భారతి:**ఎల్ఈడీపీ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీ, టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని హైదరాబాద్ రీజినల్ ఆఫీస్ నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి పిలుపునిచ్చారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు అలాగే బోయిన్పల్లి మండలంలోని నీలోజుపల్లి గ్రామం లోని టైలరింగ్ అడ్వాన్స్ ఫ్యాషన్ డిజైనింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బెన్ఫిషరీతో నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాటానికి ఈ శిక్షణలు దోహదపడతాయని తెలిపారు. ఈ శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరూ ఒక జెయింట్ లేబిలిటీ గ్రూపుగా ఏర్పడి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నాబార్డ్ క్లస్టర్ ఆఫీస్ ఏ జి యం లు ఎస్ జయప్రకాష్, పి మనోహర్ రెడ్డి వీరితోపాటు జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,v జన వికాస ప్రతినిధులు రాజు శిక్షణ ట్రైనర్స్ మనీషా రజిత వీరితోపాటు 60మంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**కల్వకుర్తి, విశాల భారతి:**పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలని.. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అంతర్ జిల్లా చెక్పోస్ట్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఊరుకొండ పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు. కల్వకుర్తి సీఐ నాగార్జున ఊరుకొండ ఎస్సై వీరబాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు



## ఓసిపి లను సందర్శించిన జిఎం ఆర్&డి ఎస్డి సుభాని

**మందమర్రి టౌన్, విశాల భారతి**:202324 ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి రవాణ లక్ష్యాలను సాధించడానికి గాను ఓఎస్డిగా నియమించిన ఎస్.డి ఎం.సుభాని ఏరియాను సందర్శించారు. దీనిలో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, జిఎం (ఆర్ & డి) ఎస్.డి ఎం.సుభాని లు ఏరియా లోని కేకే ఓసి, ఆర్కే ఓసిపిలను సందర్శించారు. ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన పని దినాలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్య సాధనకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత ప్రాజెక్టు అధికారులకు, మేనేజర్లకు తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కె ఓసి ప్రాజెక్ట్ అధికారి ఏం.గోవిందరావు, ఆర్కె ఓసి మేనేజర్ సుధీర్ జక్కులవార్, సీనియర్ సర్వే అధికారి ఎం.శేఖర్, సీనియర్ సర్వే అధికారి పి.మహేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కే రామరాజు, కేకే ఒసి రక్షణ అధికారి రమేశ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్య నారాయణ రాజులు పాల్గొన్నారు.



## ఎస్సై హరిబాబుపై చర్యలు తీసుకోవాలి

- దళిత ఐక్య సంఘటన నాయకులు

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్గల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పర్స నవీన్ పై భీమ్గల్ ఎస్సై హరిబాబు ప్రవర్తించిన తీరు సరికాదని,ఇది వరకే ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని ఎస్సైపై చర్యలు తీసుకోవాలని భీమ్గల్ దళిత ఐక్య సంఘటన నాయకులు భీమ్గల్ సీఐ నాగపూరి శ్రీనివాస్ ను కోరారు. శుక్రవారం దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్య సంఘటన జిల్లా నాయకులు కండే కాంతయ్య, గంగారం మాట్లాడుతూ దళిత ప్రజా ప్రతినిధియైన పర్స నవీన్ పై ఎస్సై హరిబాబు ప్రవర్తించిన తీరును పట్ల త్రీవంగా ఖండిస్తున్నామని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సిపికి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ఈ ఎస్సై పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సమయంలో దళిత మహిళ పట్ల అవమానించారాని దానిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్సై హరిబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లావ్యాప్తంగా తమ నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత నాయకులు పాలెపు గంగన్న, భూమన్న,ప్రసాద్,కునే రమేష్,బట్టు అనిల్,మేకల శ్రీనివాస్, మండల దళిత సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి మంచి స్పందన

- వంద మందికి పైగా ఐవిఎఫ్ పరీక్షలు నిర్వహించాం
- డాక్టర్ అజయ్ కుమార్

**విశాల భారతి,ధర్పల్లి:**ధర్పల్లి మండల కేంద్రంలో నక్షత్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. వందమందికి పైగా దంపతులు శిబిరానికి వచ్చి హైదరాబాద్ నుండి వచ్చిన డాక్టర్లతో పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శరీఫా మాట్లాడుతూ.. సంతాన లేమితో భార్య భర్తలు శిబిరానికి వచ్చినట్లు వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని ఆమె అన్నారు. భార్యా భర్తలకు టెస్టులు నిర్వహించామని ఇక్కడ టెస్టులు నిర్వహించిన వారికి హైదరాబాద్ లోని తమ ఆసుపత్రికి వచ్చిన దంపతులకు మొదటి సారి ఉచిత ఐవిఎఫ్ వైద్యము, ఉచిత మందులు ఇవ్వనున్నట్టు ఆమె అన్నారు. తమ సూచనలను తప్పక పాటించి మందులు తీసుకున్నట్టయితే సంతానం కలుగుతుందని ఆమె అన్నారు.ఇట్టి వైద్య శిబిరాన్ని నిర్వహించిన నక్షత్ర మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇట్టి క్యాంపులను నిర్వహిస్తున్న నక్షత్ర హాస్పిటల్ యజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు శరీఫా, శృతి, అజయ్ కుమార్,మౌనిక, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ సీనియర్ సూపర్డెంట్ వి.సుదర్శన్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి సన్మానం

- ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి ఎస్సై గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై భూపల్లి విక్రమ్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల సుభాష్ భగవంత్ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి మంత్రి పొన్నం మనోధైర్యం



**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని ముస్తాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంగారపు వీరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో వీరయ్య భార్య వీరమ్మ కొడుకు పిటి రాజయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దండవీన కుమార స్వామి, మాడుగుల సంపత్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ తదితరులు ఉన్నారు.



# వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీని లెక్కించారు. దాదాపు 9.54 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఆలయం సముదాయానికి సంబంధించిన హుండీలను శుక్రవారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్ సమక్షంలో లెక్కించారు. ఈవో కిషన్ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలల హుండీ ఆదాయం లెకించినట్లు,ఇందులో 9 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఎంపిటిసి యట పోలు రాజమణి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ పిరిసెట్టి కనకయ్య వెంకటేష్ సమ్మయ్య రాజు సరస్వతి సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి పులి సంపత్ గౌడ్ శుభాకాంక్షలు

**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, వరంగల్ గౌడ ట్రస్ట్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ శుక్రవారం హైద్రాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు చెప్పారు. ఆనంతరం సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ గా కాసుల బాల్ రాజును నియామించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ధన్యావాదాలు తెలిపినట్లు చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డిని కలువటం సంతోషంగా ఉందన్నారు.

# రాజీనామాలు ఆమోదం

- **చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా ఆమోదించిన కలెక్టర్**

**వనపర్తి, విశాల భారతి:** వనపర్తి మున్సిపాలిటీలో అవిశ్వాసం పెట్టే యోచనలో ఉన్న అసమ్మతి కౌన్సిలర్ల అల్టిమేట్ కు శుక్రవారం నెగ్గిందని చెప్పాలి. ఎన్నో రోజులుగా చైర్మన్ , వైస్ చైర్మన్ ల మధ్య సయోధ్య కుదరక పోగా మిగిలిన కౌన్సిలర్ సైతం అవిశ్వాసం గళం వినిపించారు. ఈనెల 19న చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాటికి శ్రీధర్ లు రాజీనామా లేఖలను మున్సిపల్ కమిషనర్ మైస పూర్ణచందర్ కు సాయంత్రం వరకు వేచి చూస్తూ రాజీనామ పత్రాలు అందజేశారు. ఇచ్చిన మూడు రోజులకు ఎక్కడ మనసు మార్చుకుని మళ్లీ రాజీనామా పత్రాలను తీసుకుంటారని భయం పట్టుకున్న కౌన్సిలర్లకు ఒకేసారి వేడెక్కిన రాజకీయాల్లో సద్దుమణినట్లు తెలుస్తోంది. చైర్మన్, వైస్ చైర్మన్ రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆమోదించి శుక్రవారం ఆమోదించిన పత్రాలను పంపించారు. దీంతో కొత్తగా ఎన్నికయ్యే చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరని ప్రచారం జరుగుతుంది.



No.F/313-2/2024 Date: 22.03.2024

PROCEEDINGS:

Present:- Sri.Tejas Nandlal Pawar, I.A.S., Collector & District Magistrate, Wanaparthy

Sub:- Wanaparthy Municipality – Resignation letter submitted by the Municipal Sri.A.Gattu Yadav Chairperson Wanaparthy Municipality – Resignation accepted – Orders Issued.

Ref:- Municipal Commissioner Wanaparthy Lr.No.C1/278/2024 Dt.19.03.2024.

******

ORDER:

Through the above reference cited, the Municipal Commissioner Wanaparthy has submitted that, Sri. A.Gattu Yadav chairperson Wanaparthy Municipality submitted his resignation letter on his personal grounds to Municipal Commissioner Wanaparthy on dated.19.03.2024.

Hence, the resignation of Sri.A.Gattu Yadav to the post of Municipal Chairperson of Wanaparthy Municipality is hereby accepted with reference to the U/s.No.35(1) of Telangana Municipal Act 2019.

District Collector
Wanaparthy

Copy to the Sri. A.Gattu Yadav 24th ward councillor of Wanaparthy Municipality.
Copy submitted to the Commissioner and Director of Municipal Administration, T.S. Hyderabad.



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- **షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి**

**షాబాద్, విశాలా భారతి:**ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నవగ్రహ, బోడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు రూ.1లక్ష రూపాయలు విరాళంగా అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుండి రుద్రారం గ్రామంలో నిర్వహించే బొడ్రాయి, నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అందరు హాజరు కావలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాల విష్ణువర్ధన్రెడ్డి బండ నర్సింహులు, సతీష్, రమేష్, కృష్ణ, మదు, గ్రామస్తులు తదితరులున్నారు.

# మల్కాజిగిరి ఎంపీ సీట్ గెలిపిద్దాం

- **సీఎం రేవంత్ రెడ్డికి బహుకరిద్దాం**
- **బండి రమేష్**



**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** మల్కాజ్గిరి పార్లమెంటు సీటును గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఇదే పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజికవర్గంకాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం బోయిన్పల్లిలోని జయలక్ష్మి గార్డెన్స్ లోనిర్వహించగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత సీఎం గా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నెల రోజులోనే కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి 159 ఎకరాల కంటోన్మెంట్ భూమిని రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారని ఇది గొప్ప విషయం అన్నారు. ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమలు చేయడం నైతిక విజయం అన్నారు. హైదరాబాద్ నగరం నలు వైపులా విస్తరించాల్సి ఉందని, అందుకోసం మల్కాజ్గిరి వైపు ఐటీ కంపెనీలతోపాటు ,మల్టిలెవెల్ ఫ్లై ఓవర్లు, మెట్రో రైలు రావలసిన అవసరం ఉందన్నారు. 38 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజి గిరి పార్లమెంటు సీటు గెలవాలంటే కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజి గిరి అని గుర్తు చేశారు. పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరికి గుర్తింపు ఉంటుందని,వారి సేవలకు తప్పనిసరిగా పదవులు వస్తాయని సూచించారు. పార్టీ పరంగా ప్రభుత్వపరంగా తగిన గుర్తింపునివ్వాలని రాష్ట్ర నాయకత్వానికి బండిరమేష్ సూచించారు.



# రూ.40 వేల విలువగల గంజాయి పట్టివేత

**మంచిర్యాల, విశాల భారతి:**అవుల షారుక్ అనే యువకుడు చెంచు కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద గంజాయి తరలిస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 1100 గ్రాముల గంజాయి లభ్యమైంది. ఆ యువకుడిని విచారించగా, గత కొంతకాలంగా తన సోదరుడు లాడెన్ తో కలిసి ఈ వ్యాపారం కొనసాగిస్తున్నానని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోటి మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపారు. మారుతి నగర్ కు చెందిన మక్కల గంగాధర్ (18) అనే యువకుడు చెంచు కాలనీ సమీపంలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మందమరి ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 500 గ్రాముల గంజాయి లభ్యమయింది. ఇరువురిపై వేరువేరుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డిసిపి ఆదేశాల మేరకు గంజాయి అమ్మే వాళ్ళు అదేవిధంగా తాగే వాళ్లపై ఎల్లప్పుడూ నిఘా ఉంచుతూ, వాళ్లపైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**షాబాద్, విశాల భారతి:** చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసి చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించార్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్రెడ్డిని గెలిపించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆభివృద్ధి సంక్షేమం అందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను అందజేస్తోందన్నారు. రాబోయే పార్టీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.



# సప్త ముగింపు కార్యక్రమంలో మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, విశాల భారతి:**అంతర్గవ్ లో హరినామ సప్త ముగింపు సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కర్ విఠలేశ్వరుని దర్శించుకొని కరణ్ గజేంద్ర మాహారాజ్ పూలమాలవేసి శాలువాతో సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వివేకానంద, హన్మంత్ రెడ్డీ, సాయిచరణ్, భక్తులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణపై వ్యాస రచన పోటీలు

**షాబాద్, విశాల భారతి:**గ్యాస్ వినియోగం, ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు శ్రీ లక్ష్మి శ్రీనివాస్ భారత్ గ్యాస్ ఎజెన్సీ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు గ్యాస్ వినియోగం, ప్రమాదాల నివారణకు తీసుకోవాలసిన జాగ్రత్తల పై వ్యాస రచన పోటీలు నిర్వహించమన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదును అందజేసారు. మొదటి బహుమతి 9వ తరగతి విద్యార్థిని మహేశ్వరి అందుకున్నారు. రెండవ బహుమతి



9వ తరగని విద్యార్థిని శ్రాజితకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి కృష్ణకుమారి, గ్యాస్ సిబ్బంది శివ, నవనీత తదితరులున్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**వనపర్తి, విశాల భారతి:**జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో జమా మసీద్ లో మైనార్టీ సభ్యులు, నాయకులతో కలిసి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో ఎంతగానో భక్తిశ్రద్ధలతో దేవుని ప్రార్థిస్తూ, దేవుని స్మరిస్తుంటారని ఆయన అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చిర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ బ్రహ్మం చారి, రవి యాదవ్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో మరోసారి బీజేపీ ప్రభంజనం ఖాయం

- **బీజేపీ ఎస్సీ మోర్చా మున్సిపల్ ఉపాధ్యక్షులుగా వెంకటేష్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎస్సీ మోర్చా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపల్లి ప్రతాప్ పిలుపునిచ్చారు. రాగన్నగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన ధార వెంకటేష్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని వెంకటేష్ కి బోసుపల్లి ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ, మోడీ మేనియా కొనసాగుతోందని, మరోసారి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ధార వెంకటేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కారణమైన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్ కు, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ కి, యువమోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రేమ్ సాయికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కారక్రమంలో పల్స శ్రవణ్, వసంత, లక్ష్మి, దాసు, సంజీవ రెడ్డి, బాబు, మల్లెల రమేష్, కుంభం శివ, రాజ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ గా జర్పటి జైపాల్ ను నియమించడం పట్ల వడ్డెర వడ్డెర వృత్తిదారుల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఎంబిసి చైర్మన్ జైపాల్ ను వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని కోరారు. వడ్డెర వృత్తిదారుల హక్కులైన గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కుల కోసం, 10 లక్షల భీమా కోసం కృషి చేయాలని కోరారు. వడ్డెర కార్పొరేషన్ కొరకు, నిధుల మంజూరు కోసం కృషి చేయాలని కోరారు. కాంట్రాక్టు పనుల్లో 30 శాతం రిజర్వేషన్లు కోసం, ఎలాంటి ఇఎండి లేకుండా కాంట్రాక్టు పనుల్లో 5 కోట్ల రూపాయల వరకు పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు రూపని లోకనాథం, రాష్ట్ర నాయకులు ఇడగొట్టి ఓడ్డన్న, కోమ్మరాజుల శ్రీనివాస్, నర్ర పాండు, నాయకులు వేముల మల్లేష్, వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ గోగుల పాంచన్ శ్రీను, క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ తొలగింపుపై కమిషనర్ కు పిర్యాదు

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్ఎన్ఎస్ కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న బస్టాండ్ ను స్థానిక కార్పొరేటర్ తొలగించారని,శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి కాలనీ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమం లో ఆర్ఎన్ఎస్ కాలనీ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కొత్త కిషోర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫెడరేషన్ అధ్యక్షుడు చెంచల నర్సింగరావు, కాలనీ పెద్దలు అబ్రహం లింకన్, రామనాథన్న, సాయి నగర్ రాజు, కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా శరత్ సింగ్ ఠాకూర్

- అదనంగా ఆదిలాబాద్ పార్లమెంట్ ఓబీసీ మోర్చా ఇన్చార్జి బాధ్యతలు



**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపుకు మోర్చాల సేవలు కీలకమని భావించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ఓబీసీలకు కీలక పదవులను అందించి ఎన్నికల్లో గెలుపు దిశగా వారి సేవలను వినియోగించాలని ఆశిస్తున్నారు. అందులో భాగంగా 17 పార్లమెంటు స్థానాలకు గాను నలుగురు జోనల్ కోఆర్డినేటర్లు, ఒక్కో పార్లమెంటు స్థానానికి కో ఆర్డినేటర్లను నియమించింది. వీరిలో ఓబీసీ మోర్చాకు చెందిన నాయకులే అవడం ప్రత్యేకం. పార్టీ కోసం పని చేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించిన రాష్ట్ర బిజెపి నేతలు వారి సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని తీర్మానం చేశారు అందులో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా శరత్ సింగ్ ఠాకూర్ ను నియమిస్తూ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆదిలాబాద్ ఓబీసీ మోర్చా పార్లమెంట్ ఇన్చార్జిగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యార్థి పరిషత్తు నుండే బిజెపి భావజాలంతో ఎదిగిన శరత్ సింగ్ ఠాకూర్ తన తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని గత 30 ఏళ్లుగా బిజెపి కోసం పనిచేస్తున్నారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ఓబిసి కార్యవర్గ కమిటీ ఒకేసారి డబుల్ ప్రమోషన్ ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేకాదు మోర్చా ఆఫీస్ సెక్రటరీగా, అదిలాబాద్ పార్లమెంట్ ఓబీసీ మోర్చా ఇన్చార్జిగా పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ఓబిసి మూర్చ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు

## బోడుప్పల్ లో విద్యార్థిపై కుక్కల దాడి

- పట్టించుకొని బోడుప్పల్ మేయర్, కమిషనర్. -
- ట్విట్టర్ లో పిర్యాదు చేసిన స్థానికులు.
- కుక్కలు చిన్నారులపై దాడులు చేస్తుంటే బ్లూ క్రాస్ సంస్థ ఏమిచేస్తున్నట్టు.



**బోడుప్పల్ ,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మరోసారి వీధి కుక్కలు విరుచుకు పడ్డాయి, బోడుప్పల్ 25 వ డివిజన్ కళానగర్ ప్రభుత్వ పాఠశాలవద్ద ఓ విద్యార్థి పై కుక్కలు దాడిచేసాయి, గమనించిన స్థానికులు కుక్కల దాడి నుండి నుండి చిన్నారులను రక్షించారు, కుక్కల దాడిలో ఓ విద్యార్థికి తలపై గాయలాయ్యాయి, స్థానికులు వారిని అక్కునచేర్చుకున్నారు. ఇంత జరుగుతున్నా బోడుప్పల్ మేయర్, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ అలానే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తోనే చిన్నారులపై కుక్కల దాడులు జరుగుతున్నాయని, కుక్కల దాడుల నివారణ బ్లూ క్రాస్ సంస్థకు అప్పగించ్చారని, అసలు వీరు వీటి నివారణ పై చర్యలు చేపట్టడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, బ్లూ క్రాస్ సంస్థ చిన్నారులపై కుక్కల దాడులను నివారించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వేసవికాలం కావడంతో కుక్కలకు నీరు, తిండి దొరకక దాడులకు పాల్పడుతుంటాయని వాటికీ నీరు అందేలా పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని రైతులకు

- విరివిగా సేవలు
- కొత్తకుర్మ సత్తయ్య



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని సేవలను విస్తృతం చేసినట్లు చెప్పారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని సీటీఐలో ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు, రైతులు స్వయం సమృద్ధి సాధించేందుకు బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. రైతులకు అవసరమైన గిడ్డంగులు, వాటర్ ప్లాంట్ లు తదితర వాటికి రుణాల మంజూరుకు కృషి చేస్తున్నామని వివరించారు. సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలం వరకు రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ గా వ్యవహరించి తాండూరు ఎమ్మెల్యేగా గెలిచిన బి.మనోహర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో భాస్కర సుబ్రమణ్యం, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పట్నం సునీతా మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెల్పించుకుంటాం

- కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్

**కూకట్పల్లి, విశాలభారతి:** మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి పట్నం సునీతామహేందర్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడం హర్షించడం అభినంణీయమని యుగంధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షన శనివారం జరిగిన పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ విధంగా అయితే కష్టపడ్డారో, ఇప్పుడు కూడా అదేవిధంగా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని లక్ష ఓట్లతో మెజార్టీతో గెల్పించుకుంటానని తమ ధీమాను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన గుంతను బాగు చేయండి మహాప్రభో



**శంకర్‌పల్లి, విశాలభారతి:** రోడ్డు పక్కన గుంతను బాగు చేయండి మహాప్రభో అని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు. శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధి 8వ వార్డు ఫతేపూర్ వార్డు కల్లు దుకాణం సమీపాన రోడ్డు పక్కన డ్రైనేజీ కోసం గుంత తవ్వారు. గుంతను పూడ్చడం మరిచారు. శుక్రవారం ఓ ప్రయాణికుడు కారును రోడ్డు పక్కన పార్కింగ్ చేద్దామని నిలిపాడు. పక్కనే డ్రైనేజీ గుంతను చూడక అదుపుతప్పి ప్రమాదం ఏమి జరగలేదు. ఇప్పటికైనా రోడ్డు భవనాల అధికారులు, మునిసిపల్ అధికారులు, స్థానిక నాయకులు వెంటనే స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు.





## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- రాగిడి లక్ష్మా రెడ్డి
- కాంగ్రెస్ పై ధ్వజమెత్తిన ఆర్ఎల్ఆర్
- కార్యక్రమానికి డుమ్మా కొట్టిన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు.

**మేడిపల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యిందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు రాగిడి లక్ష్మా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ బీ ఆర్ ఎస్ నాయకులతోఅయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆర్ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుడు హామీలతో మోసంచేసి గద్దనెక్కిందని, ప్రజలు ఇంకా కే సి ఆర్ పైనే నమ్మకం ఉందని, కేసిఆర్ తనపై నమ్మకం తో పెద్ద బాధ్యత అప్పగించ్చారని, భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు, రాష్ట్రంలో జీరో కరెంటు, గ్యాస్ సబ్సిడీ అన్ని ఉట్టిమాటలే అని వాటికీ ఎన్నో లింకులు పెట్టారని మరలా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలు సహకరించాలని ఆర్ ఎల్ ఆర్ కోరారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు హాజరు కాకపోవడం పై సర్వత్ర చర్చనీయంశంగా మారింది, ఇంకా గ్రూప్ రాజకీయాలు తగ్గలేదని, సమిష్టి కృషి లేకపోతె గెలిచేది ఎలా అంటూ కార్యకర్తలు, చర్చించుకుంటున్నారు.





## గీతంలో ప్రపంచ నీటి దినోత్సవం

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ నీటి దినోత్సవాన్ని' శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 'శ్రేయస్సు, శాంతి కోసం జలం అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ, జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పుల వంటి పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. నీటి కొరతను పరిష్కరించడానికి అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించడానికి సనుష్టి కృషి అవసరమని ఆమె నొక్కి చెప్పారు. సానురస్యాన్ని పెంపొందించడంలో, శ్రేయస్సును సృష్టించడంలో, భాగస్వామ్య సవాళ్లకు స్థితిస్థాపకతను పెంపొందించడంలో నీటి పాత్ర అమూల్యమైనదన్నారు.

**రుద్రారం ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం..**

రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.బీ. పాత్రుడు, తోటి ఆధ్యాపకులు, బీఎస్సీ విద్యార్థులతో కలిసి డాక్టర్ ఉమ రుద్రారం ఉన్నత పాఠశాలలో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి వనరులను కాపాడుకోవడంలో తను నిబద్ధతను ప్రదర్శించేలా విద్యార్థులు, అధ్యాపకులు నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు రేకెత్తించి, నీటి సంరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక రూపకల్పన పోటీలు, ముఖానికి రంగులు వేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. విజేతల ప్రతిభను గుర్తించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు గాను బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. సుస్థిరమైన నీటి నిర్వహణ, అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించే దిశగా పనిచేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ముగిసింది.




## సేవ్ వాటర్ - సేవ్ ఎర్త్

- ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్.

**శంకర్ పల్లి, విశాలభారతి:** అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల కొండకల్ తండాలో విద్యార్థులకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... నీరు జీవకోటికి ప్రాణాధారం, నీరు లేనిది భూమిపైన జీవం లేదని,భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని,ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితమై,ఇళ్లల్లో ఇంకుడు గుంతలు నిర్మించి మనం ఉపయోగించి వదిలేసినటువంటి వృధా నీటిని,మరియు మేడల పైనుండి వచ్చే వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం,రైతులు పొలాల్లో ఆనకట్టలు నిర్మించినట్లయితే వర్షపు నీరు కాలువల ద్వారా, నదుల ద్వారా సముద్రంలో కలిసిపోకుండా ఎక్కడికక్కడే ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఉంటాయని, తద్వారా వేసవి కాలంలోనూ నీటి కొరత ఉండదని తెలియజేశారు. ప్రస్తుతం మనం నీటిని ఎంతో జాగ్రత్తగా అవసరానికి తగినంత పొదుపుగా వాడుకున్నట్లయితే మనం మన భవిష్యత్ తరాలకు మేలు చేసిన వారమవుతామని అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మరియు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్, కుక్ కం హెల్పర్ కమలమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.



## హస్తినాపురం కార్పొరేటర్ సుజాత కాంగ్రెస్ లో చేరిక

**ఎల్బీనగర్ విశాలభారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కాంగ్రెస్లో చేరారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి నుంచి గెలిచిన ఆమె అనంతరం బిఆర్ఎస్ లో చేరారు. అయితే తాజాగా ఆమె మధుయాష్కీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్లో చేరానన్నారు. ఆమెతో పాటు కర్మన్ ఘాట్ అంజన్న ఆలయ మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,అఖిల భరత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రెలి వేములయ్య గౌడ్ తదితరులు కాంగ్రెస్లో చేరారు.

## నేడు సర్వ సభ్య సమావేశం



**మోతె, విశాలభారతి :** ఈ నెల 23 న జరిగే మండల సర్వ సభ్య సమావేశం యం పి పి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. శాఖల సమీక్ష లో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిదులు అయ గ్రామాల కార్యదర్శిలు సమయ పాలన పాటించి సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మండల అభివృద్ధి కి సహకరించాలని యం పి డి ఓ హరి సింగ్ కోరారు.



## సృజనాత్మక ఆలోచనలు రెట్టింపుకు సింపొజియాలువేదిక

- ఎన్.ఫణి కౌండిన్య

**సికింద్రాబాద్, విశాలభారతి:** విద్యార్థిని విద్యార్థుల్లో సింపొజియాల ద్వారానే వారిలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలు రెట్టింపు అవుతాయని భారత్ ఫోర్జ్ లిమిటెడ్ (కళ్యాణి గ్రూప్), అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.ఫణి కౌండిన్య అన్నారు.శుక్రవారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎరో స్పెస్ థీమ్ తో ఏర్పాటు చేసిన 21వ మెకరిన 2024 కార్యక్రమంలో ఆయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తను కూడా ఇదే విభాగం ఇదే ఈవెంట్ కు స్టూడెంట్ కన్వీనర్ గా ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రో.రవీందర్ , ప్రిన్సిపాల్ ప్రో. పి.చంద్రశేఖర్, హెడ్ ప్రో.యం.చంద్రశేఖర్ రెడ్డి లు వివిధ అంశాలపై ప్రసంగించారు. 2 రోజుల జాతీయ సింపొజియాల్లో పలు కళాశాల విద్యార్థులు పలు మోడల్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ అడ్వైజర్ డా.టి.నాగవేణి ,విద్యార్థులు కన్వీనర్ పి.అనురాగ్, కో కన్వీనర్ శశికాంత్ రెడ్డి, సుమ, ఆదిత్య,లక్ష్మణ్, మౌనిక, అనునై, విద్యార్థులు. త్రీడి ప్రింటింగ్, ఆర్ ఎ సి వర్క్ షాప్, ఐసి ఇంజన్ వర్క్ షాప్ లాంటి ఈవెంట్స్ ఆకట్టుకున్నాయి.




## ఎలమంచి తండాఓ సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమం

**మరిపెడ, విశాల భారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండల ఎలమంచి తండా గ్రామపంచాయతీలో ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎలమంచి తండా 1,2 సెంటర్లలో అంగన్వాడీ టీచర్ భారతమ్మ, సరిత ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, టీచర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని మార్చి 9 నుండి 23 వరకు భాగంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల, కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతోనే సాధ్య మన్నారు.పోషక విలువలతో కూడిన ఆహారాన్ని స్వీక రించడం వల్లనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.గర్భిణులు, బాలింతలు,చిన్నారులు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తొలగుతుందని,ఆహార నియామాల్లో అధికంగా చిరు ధాన్యాలైన రాగులు, సజ్జ లు, జొన్నలు, పెసర, సామలు, కొర్రలు తదితర వాటిని ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అదే విధంగా పోషక విలువలు అధికంగా ఉండే పాలు,గుడ్లు,పప్పు దినుసులు, తాజా ఆకుకూరలు, పండ్లు తదితర వాటిని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శిరీష, భారతమ్మ, సరిత అంగన్వాడి హెల్పర్ నాగమణి, శారద, గర్భిణి మౌనిక, బాలింతలు సుమతి, అనూష, దివ్య, గ్రూప్ వివో సభ్యులు లాలి ,గోగిలి ,మాలి తండా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఎంపీ మహబాద్ స్వతంత్ర అభ్యర్థిగా ఇర్ఫా రవి కుమార్దొర

- గెలిపించాలని అభ్యర్థన మీ బిడ్డల పని చేస్తానని హామీ
- ఇర్పరవికుమార్ దొర.



**భద్రాచలం, విశాల భారతి:** మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికలకు స్వతంత్ర అభ్యర్థిగా ఇ ర్ప. రవికుమార్ దొర పోటీ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటన లో అయినా మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉందని గత ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశానని మా కుటుంబం కమ్యూనిస్టుల నేపథ్యం ఉన్న కుటుంబమని, మా తాతగారు ఇర్ప శ్రీరాములు భద్రాచలం సమితి ప్రెసిడెంట్ గా 15 సంవత్సరాల ఏకగ్రీవంగా చేశారు క్రమశిక్షణతో అంకితభావంతో ప్రజా సమస్యల పైన అనునిత్యం పోరాడిన చరిత్ర కలిగిన మనిషిగా ఇర్ప శ్రీరాములు మనవడిగా పార్లమెంట్ అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని మనవి చేశారు ఆర్థిక బలం అంగు ఆర్భాటాల ఉన్న ఈ పరిస్థితుల్లో నిడారంభ్రతతో పేదింటి లో పుట్టి నిరుపేద వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆదివాసుల బిడ్డగా ఆదివాసీల సమస్యల పైన కొట్లాడుతానని ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్న కుటుంబాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని ఈ ప్రాంత మనిషిగా మీ ముందుకి వస్తున్న నన్ను మీ ఓటు ద్వారా నన్ను బలపరిచి గెలిపించాలని ప్రతి ఒక్కరిని చేతులు జోడించి వేడుకుంటున్న నని ఇర్ప రవికుమార్ దొర తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

శనివారం,
23.03.2024
హైదరాబాద్

# ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా?

**మహబూబాబాద్ విశాల భారతి:**

భూమి రిజిస్ట్రేషన్ విషయంలో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ తస్లీమా లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ముందస్తు సమాచారంతో సాయంత్రం వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఇన్స్పెక్టర్లు శ్యాంసుందర్, రాజు, సునిల్ తో కలిసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. దాట్ల గ్రామానికి చెందిన గుండెగాని హరీష్ అనే వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా వెంకట్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమాను పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఇద్దరిని అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం వరంగల్లోని ఏసీబీ కోర్టులో ప్రొడ్యూస్ చేయనున్నట్లు తెలిపారు.



**అసలేం జరిగిందంటే...**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గునిగంటి హరీష్ కొద్దిరోజుల క్రితం దంతాలపల్లిలో 128గుంటల భూమిని కొనుగోలు చేశాడు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మహబూబాబాద్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లిన ఆయనకు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేశారు. ఈవిషయంపై సబ్ రిజిస్ట్రార్ తస్లీమాను కలిసినా.. అదే రీతిలో మాట్లాడుతూ కార్యాలయ ఉద్యోగి వెంకట్ను కలవాలని సూచించారు. వెంకట్ను హరీష్ కలవగా నిబంధనల ప్రకారం స్కేర్ యార్డుకు రూ. 105లు ఉండగా, 200లు అదనంగా చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని వెల్లడించాడు. లంచం ఇవ్వడం ఇష్టంలేని హరీష్ వరంగల్ లోని ఏసీబీ డీఎస్పీ కార్యాలయంలో అధికారులను ఆశ్రయించాడు.అధికారుల సూచనలతో మళ్లీ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి వెంకట్ను కలిసి స్క్వేర్ యార్డుకు రూ.150 వరకు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా శుక్రవారం సాయంత్రం అమౌంట్ను ముట్టజెప్పేందుకని రూ.19200 తీసుకుని వెంకట్, తస్లీమా వద్దకు వెళ్లాడు. హరీష్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా,ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకట్లను రెడ్ హ్యాండెడ్గా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బృందం వలపన్ని

**పట్టుకుంది. ఈ సంఘటనలో 19200 స్వాధీనం చేసుకున్నారు. అలాగే కార్యాలయంలో సోదాలు**

నిర్వహించిన అధికారులకు రూ.1,72,000 లెక్కతేలని అమౌంట్ను స్వాధీనం చేసుకున్నారు. ఆ మొత్తం అంతా కూడా ఈ రోజు కలెక్షన్గాభావిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య విలేకరులకు తెలిపారు. దీనిపై వారు ఎలాంటి వివరణ ఇస్తారో ,చూస్తామని చెప్పారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ తస్లీమాతో పాటు వెంకట్ను అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ ఏసీబీ కోర్టులో శనివారం ఇద్దరిని ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.



## లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ కి రాజ్యసభ సీటు కేటాయించాలి

- యశస్విని రెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర
- బయ్యారం ఉక్కు నిర్మాణానికి కృషి చేస్తారు.



**మహబూబాబాద్ విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్.హెచ్.పి.ఎస్ ఏక్ మత్రో వ్యవస్థాపకులు వాంకుడోత్ మంగిలాల్ నాయక్ విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకవత్ లక్ష్మీనారాయణ నాయక్ గత 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని చుట్టూ ఉండబడే అనుచర వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అలాగే వారి భార్య ధనవంతి 2006 నుండి 2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా యానలేని సేవలు అందించారు. 2018 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగారు. మరియు డాక్టర్ లక్ష్మీనారాయణ ఎంబిబిఎస్ డిసిహెచ్, ఎంఎస్ జనరల్ సర్జన్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. హిందీ ఇంగ్లీష్ తెలుగు భాషలలో అనర్గాలంగా మాట్లాడగల సామర్థ్యం ఉంది అంతేకాదు మన తెలంగాణ సమస్యలను రాజ్యసభ సభలో వినిపించి బయ్యారం ఉక్కు నిర్మాణానికి పాటుపడతారని అన్నారు. అలాగే మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గంలో ఉన్న తండాలను గూడెలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని కొన్ని పరిష్కరించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమపై పూర్తి అవగాహన ఉందని, ఉక్కు నిర్మాణానికి కృషి చేస్తానని వేదికలపై హామీ ఇచ్చారు. ములుగు గిరిజన యూనివర్సిటీని నిర్మాణానికి పూర్తి బాధ్యత తీసుకుంటారని, మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఎక్కువగా పండే పంట మిర్చిని ఆ పంట సీడ్స్ కంపెనీ కోసం కృషి చేస్తాడని లక్ష్మి నారాయణ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బావుసింగ్, అర్జున్, మహేష్, వెంకన్న, చింటూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థికి లైన్స్ క్లబ్ చేయూత

**భద్రాచలం, విశాలభారతి:** లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న తమ్మిశెట్టి గణేష్ ఫీజులు కట్టలేక చదువులు మానేసే పరిస్థితుల్లో లైన్స్ క్లబ్ ను ఆశ్రయించారు. భద్రాచలం క్లబ్ స్పందించి వారి తల్లిదండ్రులకు 18,500 లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సభ్యుల సహకారంతో వారికి అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో సంతోషకరదాయమని అన్నారు. విద్యార్థి మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక రకాల బహుముఖ కార్యక్రమాలను చేపడుతున్నామని చిరు వ్యాపారస్తులకు గొడుగులు అందించడంతోపాటు అనేక రకాల సేవ కార్యక్రమాలు లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో లైన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి జి భరత్ కుమార్ పి దేశప్ప పి సోమశేఖర్ భోగాల శ్రీనివాసరెడ్డి జివిఎస్ శంకర్రావు , భూపతి రావు ఎం సిద్ధారెడ్డి ఆంజనేయ రెడ్డి నేలపట్ల ప్రవీణ్ రెడ్డి రామలింగేశ్వరరావు బాసినేని రామకృష్ణ ఉప్పాడ ప్రసాద్ రెడ్డి కడలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## వీరబాబుకు ఎస్ఎఫ్ఐ కి ఏలాంటి సంబందములేదు

**ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**

**మరిపెడ, విశాలభారతి**: ఎస్ఎఫ్ఐ సంఘానికి పెద్దబోయిన వీరబాబుకు ఎలాంటి సంబంధం లేదని, అతన్ని తొలగించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు తెలిపారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మధు మాట్లాడుతూ..గత కొద్ది సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పని చేసిన పెద్దబోయిన వీరబాబును క్రమశిక్షణ ఉల్లంఘించారని, తన పద్ధతిలో మార్చుకోవాలని ఎస్ఎఫ్ఐ పై కమిటీ లు సూచించినప్పటికీ పట్టించుకోకుండా రోజురోజుకు ఆయన ఆర్థిక అరాచకాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయింది అన్నారు. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల ముందే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలలో రిలీవ్ చేసి పక్కన పెట్టినట్లు జిల్లా కన్వీనర్ పట్ల మధు తెలిపారు. ఇప్పుడు తను వేరే విద్యార్థి సంఘంలోని వెళ్లాడని ,కావున ఎస్ఎఫ్ఐ సంఘం పేరుతో వస్తే ఎవ్వరు సహకరించవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు,నాయకులు సందీప్, గణేష్,మహేష్,వినయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



## కేజ్రీవాల్ అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**సూరారపు పరీక్షణ్ రాజ్**

**సూర్యాపేట, విశాలభారతి:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి సూరారపు పరీక్షణ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రజాదరణ పొందిన క్రేజీవాల్ ఢిల్లీలో అత్యంత నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందిస్తున్న నాయకుడని, అలాంటి వ్యక్తిపై అవినీతిని అంటగట్టాలని బిజెపి మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్నటువంటి కుట్రలో భాగమే ఈ అరెస్టులు అన్నారు. బిజెపికి ప్రత్యామ్నాయ జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరించడంతోపాటు,భావి భారత ప్రధాని గా అరవింద్ కేజ్రీవాల్ ను దేశ ప్రజలు కోరుకుంటున్నారనే ఉద్దేశంతో బిజెపి మోడీ ఈడిని అడ్డం పెట్టుకొని కేజ్రీవాల్ ను అరెస్టు చేశారని తెలిపారు. వెంటనే అరవింద్ కేజ్రీవాల్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ఎన్నికల కోడ్ లో 50,000 రూ మాత్రమే అనుమతి

- సీజ్ అయిన నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చు
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట,విశాలభారతి:** ఎన్నికల నేపథ్యంలో నగదు 50,000 రూపాయలకి మాత్రమే అనుమతి ఉందని,సీజ్ అయిన నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయంను ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఎన్నికల నేపథ్యంలో సీజ్ అయిన నగదు విడుదల కోసం జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని జీ 38 రూమ్ నందు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటి కార్యాలయంను కలెక్టర్ ప్రారంభం చేశారు.ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకుని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తం లో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తారని తెలిపారు. ఒక వేల రూ.10 లక్షలపైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఆధారాలు లేక సీజ్

అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ లోని జిల్లా గ్రీవెన్సు కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇంచార్జి జడ్పీ సీ ఈ ఓ వి వి అప్పారావు, నెంబర్ :8374566222 ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ వివి అప్పారావు, డి ఆర్డివో మధు సూదన్ రాజ్,జడ్పీ డిప్యూటీ సిఈవో శిరీష,ఎఓ సుదర్శన్ రేడ్డి, శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25న తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల, విశాలభారతి:** నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ఈనెల 25న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి ఆలయ పూజారి హరి సురేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 25న ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యం, సుప్రభాత సేవ ,9 గంటలకు విఘ్నేశ్వర పూజ, పంచామృత అభిషేకాలు , నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ ,10 గంటలకు శాంతి కళ్యాణం, మధ్యాహ్నం 100 గంటలకు నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగమాలు అనంతరంఅన్న ప్రసాద వితరణ సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఈనెల 26న ఉదయం 7 గంటలకు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు ఈ కళ్యాణ మహోత్సవానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు



## వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మందుల సామేలు**

**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సంయుక్త కార్యదర్శి చామల వెంకటరమణ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు వస్తున్నారని కార్యకర్తల అభిప్రాయం మేరకే చేర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల సంపత్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూని వెంకటయ్య, ఓబీసీ కార్యదర్శి నిమ్మల కృష్ణమూర్తి ,ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు లోడంగి మహేష్, రామగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి లోడంగి సైదులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మల మధు, పడాల రమేష్ ,మొగుళ్ళ పరమేష్,బొడ్డు అవిలయ్య, ఆకుల యాదయ్య , మాద నర్సింహ, కప్పల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ ల పరిశీలన

- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే
- ఎన్టీఆర్ రూరల్ డిసిపి శ్రీనివాసరావు

**సూర్యాపేట, విశాలభారతి:** సమాచారాన్ని చెరవేసుకొని చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టంగా విధులు నిర్వర్తించాలని చెక్ పోస్ట్ నిర్వహణ సిబ్బందిని ఆదేశించిన ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసు అధికారులు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎన్టీఆర్ రూరల్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు ఐపిఎస్ తో కలిసి తెలంగాణఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద, గరికపాడు వద్ద పోలీస్ చెప్ పోస్ట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టుల నిర్వహణ, వాహనాల తనిఖీలు, అక్రమ రవాణా పై ఇరు రాష్ట్రాల సరిహద్దులలో సమాచారాన్ని చేరవేసుకోవడం లాంటి అంశాలపై సరిహద్దు జిల్లాల ఎస్పీలు సమీక్షించి పలు సూచనలు చేసినారు. నగదు తరలింపు, మద్యం తరలింపు, అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ మొదలగు వాటిపై ఇరు రాష్ట్రాల సరిహద్దు అధికారులు నిఘా ఉంచి, అప్రమత్తంగా పనిచేసి ఎన్నికల నియమాలని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. జాతీయ రహదారి 65 కు వచ్చి పోయే అన్ని గ్రామీణ రహదారులపై నిఘా ఉంచాలని అన్నారు. రూ.50 వేల కన్నా ఎక్కువ నగదును తీసుకువెళ్తే సంబంధిత డాక్యుమెంట్లను చూపించాలని, ఎక్కువ మొత్తంలో ఆభరణాలు దుస్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలను రవాణా చేస్తున్న ఆధారాలను పరిశీలించాలని కోరారు. ఈ తనిఖీల నందు తెలంగాణ రాష్ట్ర సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , ఆంధ్ర రాష్ట్ర ఎన్టీఆర్ రూరల్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు , కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, నందిగామ ఏసిపి రవికిరణ్, కోదాడ రూరల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ జానకి రాములు, ఇరు రాష్ట్రాల సరిహద్దు మండలాల ఎస్సైలు ,సిబ్బంది ఉన్నారు.



## ప్రశాంతంగా ఎన్నికలకు ప్రజల సహకరించాలి

**మరిపెడ, విశాల భారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ సెంటర్ నుండి కార్గిల్ సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు జిల్లా ఎస్పీ రామ్ నద్ కేకన ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించడం జరిగింది. అడిషనల్ ఏఎస్పీ చేన్నయ్య మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల సహకారంతో పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేటట్టు ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని ఓటర్లు ఇలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించాలని అన్నారు. డి.ఎస్.పి సురేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ సురేష్ , ఆర్డీవో నరసింహారావు , తాసిల్దార్ సైదులు,సిఐ హతీరాం నాయక్, మరిపెడ సర్కిల్ ఎస్సైలు, పార మిలిటరీ దళాలు పాల్గొన్నారు.



## బిఎస్పీతోనే నా ప్రయాణం

- ప్రియదర్శిని మేడి
- పార్టీ మారే ప్రసక్తే లేదు.
- బహుజన వాదానికి కట్టుబడి ఉన్నా : ప్రియదర్శిని మేడి

**నకిరేకల్ విశాలభారతి:**ఎవరెన్ని ఆశలు పెట్టిన తలొగ్గేది లేదని, బహుజన వాదం కోసమే కట్టుబడి ఉన్నానని నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. బహుజన వాదం అని చెప్పి, నమ్ముకున్న కార్యకర్తలను నట్టింట ముంచి కొందరు మధ్యలో వదిలేసి వెళ్లిపోయారని అన్నారు.శుక్రవారం నాడు నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ పార్టీలలో నాయకులు వస్తుంటారు, పోతుంటారు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, అందరికీ వెన్నంటుగా ఉండి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నరసింహ యాదవ్, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్స్ మునుగోటి సత్తయ్య, చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండలం అధ్యక్షులు జోగు శేఖర్, రామన్నపేట మండల ఉపాధ్యక్షులుగుని రాజు,ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, మండల కోశాధికారి గట్టు రమేష్, మండల మహిళా కన్వీనర్,బందెల అనిత, నాయకులు బాలాగోని మల్లయ్య గౌడ్,బుస్సు శ్రీకాంత్,రవి,యోగి, రామ్ కుమార్ బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేజ్రివాల్ అరెస్ట్ రాజకీయ కక్షనే

- ఆఫ్ రైతు సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి

**శాలిగౌరారం,విశాలభారతి:** ఢిల్లీ ముఖ్యమంత్రి అప్ అధ్యక్షులు అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ బిజెపి పిరికితనికి నిదర్శనమని, ఇది బీజేపీ పతనానికి నాంది అని అప్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంపల్ల పురుషోత్తం రెడ్డి అన్నారు. కేజ్రీవాల్ ను పార్లమెంట్ ఎన్నికలు ప్రచారానికి దూరంగా ఉంచే కుట్రలో భాగంగానే ఇలాంటి చర్యకు పాలుపడ్డారని విమర్శించారు . ఒక నిజాయితీ గల ముఖ్యమంత్రిని ఇలా ఆధారాలులేని కేసులో అరెస్ట్ చేస్తూన్నరని, వేలకోట్ల కుంభకోణాలు చేసిన వారు బిజేపి వైపు వస్తే వారిపై ఏ చర్యలు తీసికొనకపోవడంలో ఉన్న మతాలబు ఏమిటని ప్రశ్నించారు. ఇది కేవలం రాజకీయ కక్ష అని ఈ వైఖరిని మేదావులు, ప్రజాస్వామ్య వాదులు అందరు ఖండించాలని కోరారు.

# గోవాలో 'దేవర' పార్ట్ 1 చిత్రీకరణ




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర' పార్ట్ 1. ఈ యాక్షన్ డ్రామాతో తనదైన మాస్ అవతార్‌లో బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటానికి తారక్ సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతోన్న ఈ చిత్రం మొదటి భాగాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో దసరా సందర్భంగా అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. దేవర ప్రపంచాన్ని సిల్వర్ స్క్రీన్ చూడటానికి అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ కొత్త షెడ్యూల్ గోవాలో ప్రారంభమైంది. ఇప్పటికే అక్కడ సినిమా చిత్రీకరణను చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి వస్తోన్న అప్‌డేట్స్‌తో రోజు రోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమా నుంచి మరో ఆసక్తికరమైన అప్ డేట్ వచ్చింది. దేవర మేకర్స్ సినిమా నుంచి వర్కింగ్ స్టిల్స్ విడుదల చేశారు. ఇందులో ఎన్టీఆర్‌తో పాటు దర్శకుడు కొరటాల శివ, రాజు సుందరం మాస్టర్ సరికొత్త లుక్‌తో కనిపిస్తున్నారు. రాజు సుందరం కొరియోగ్రఫీలో ఈ చిత్రానికి సంబంధించిన మాంటేజ్ సాంగ్ చిత్రీకరణ గోవాలో జరుగుతుంది. ఎన్టీఆర్‌ను సరికొత్త పాత్రలో చూడటానికి ఆయన అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల 'దేవర' పార్ట్ 1 గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేయగా ఇండియా రేంజ్‌లో అది ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇండియన్ సినిమాలోనే ఎక్కువమంది చూసిన గ్లింప్స్‌గా అది సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.



# హైదరాబాద్‌లో 'తండేల్' షూట్ డైరీస్ విడుదల

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న దేశభక్తి అంశాలతో కూడిన రస్టిక్ లవ్ స్టోరీ 'తండేల్' షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సగర్వంగా సమర్పిస్తున్నారు. 'తండేల్' సెట్స్ నుండి కొన్ని షూట్ డైరీస్ ఇప్పుడు బయటకు వచ్చాయి. ఇది నటీనటులు, సాంకేతిక నిపుణుల మధ్య వైబ్, స్నేహపూర్వక అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. సెట్స్‌లో ఇంటెన్స్, పాషన్ నిండిన ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది ఒక ఫోటోలో చందూ మొండేటి అల్లు అరవింద్‌కి ఒక సన్నివేశం గురించి వివరిస్తుండగా, మరొక ఫోటో బన్నీ వాసు, నాగ చైతన్య, చందూ మధ్య సరదా సంభాషణను చూపుతుంది. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ డిగ్లామరస్ అవతార్‌లలో పాత్రలకు అనుగుణంగా కనిపిస్తున్నారు. దర్శకుడు చందూ మొండేటి కథను ప్రామాణికంగా చెప్పడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నటీనటుల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, యాసలతో సహా ప్రతిదీ పర్ఫెక్ట్‌గా కనిపించేలా చూసుకుంటున్నారు. త్వరలో కొన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో వస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, శామ్‌దత్ డీవోపీగా పని చేస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్.

# మారుతీ నగర్ సుబ్రమణ్యం
## రామ్ మిరియాల పాడిన టైటిల్ సాంగ్ రిలీజ్



రావు రమేష్ కథానాయకుడిగా, టైటిల్ రోల్ పోషించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ కీలక పాత్రధారులు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై ఈ సినిమా రూపొందుతోంది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫెంటాస్టిక్ రెస్పాన్స్ అందుకుంది. ఇప్పటి వరకు సినిమా చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రేక్షకుల చేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి ఫస్ట్ లుక్ విడుదల చేసింది 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' టీమ్. తాజాగా సినిమా టైటిల్ సాంగ్ విడుదల చేశారు.

నేనే సుబ్రమణ్యం... మై నేమ్ ఈజ్ సుబ్రమణ్యం! నాకు నేనే ఇష్టం... మీకేంటంట కష్టం'' అంటూ సాగిన ఈ గీతాన్ని సెన్సేషనల్ క్రేజీ సింగర్ రామ్ మిరియాల ఆలపించారు. కళ్యాణ్ నాయక్ అందించిన బాణీకి అందరూ పాడుకునేలా చక్కటి సాహిత్యం అందించారు భాస్కరభట్ల. లోధా మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో సాంగ్ రిలీజ్ అయ్యింది. సినిమాలో రావు రమేష్ క్యారెక్టరైజేషన్ వివరిస్తూ సాగిందీ 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' టైటిల్ సాంగ్. చుట్టుపక్కల ప్రజలు సలహాలు ఇచ్చినా పట్టించుకోనని, తనకు అదృష్టం తక్కువ ఉంది గానీ, త్వరలో మహారాజ యోగం పడుతుందని చెప్పే పాత్రలో హీరో కనిపించనున్నారు. సోషల్ మీడియాలో ఎటు చూసినా 'నేనే సుబ్రమణ్యం' ప్రోమోకు నెటిజన్స్ వేసిన స్టెప్పులే కనిపిస్తున్నాయి. 'కచ్చా బాదాం' రీల్, స్టెప్పులతో వైరల్ అయిన అంజలీ అరోరా దగ్గర నుంచి తెలుగు అమ్మాయిల వరకు అందరూ రావు రమేష్ పాటకు తమదైన శైలిలో స్టెప్స్ వేస్తున్నారు. దాంతో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' దర్శక నిర్మాతలు మాట్లాడుతూ... ''లుంగీలో రావు రమేష్‌గారి లుక్ బావుందని వాట్సాప్, సోషల్ మీడియాలో ఎంతో మంది మెసేజెస్ చేశారు. ఆయన్ను చూస్తే నేటివ్ ఫీలింగ్ వచ్చిందన్నారు. సినిమా సైతం అలాగే ఉంటుంది. నేటివిటీతో కూడిన కామెడీ ఎంటర్టైనర్ ఇది. వినోదంతో పాటు మంచి కథ, భావోద్వేగాలు సైతం సినిమాలో ఉన్నాయి. ఇప్పటి వరకు రావు రమేష్ చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రలో ఈ సినిమాలో కనిపిస్తారు. త్వరలో ట్రైలర్, సినిమా విడుదల తేదీలు వెల్లడిస్తాం'' అని చెప్పారు.

# "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) జీరో కాంప్రమైజ్డ్ ఫిల్మ్

- : హీరో పృథ్వీరాజ్ సుకుమారన్



మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమాను తెలుగు స్టేట్స్ లో రిలీజ్ చేస్తోంది. ఇవాళ ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, డైరెక్టర్ బ్లెస్సీ, హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, మైత్రీ నుంచి నిర్మాత వై రవి శంకర్, శశి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ఇటీవల వరదరాజ మన్నార్ అనే కింగ్ క్యారెక్టర్ లో సలార్ తో మీ ముందుకు వచ్చాను. ఇప్పుడు "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమాతో నజీబ్ అనే స్లేవ్ క్యారెక్టర్ తో తెరపైకి రాబోతున్నాను. వరదరాజ మన్నార్ పూర్తిగా ప్రశాంత్ నీల్ ఇమాజినేషన్. కానీ ఈ సినిమా వాస్తవంగా జరిగిన కథ. నజీబ్ మన మధ్యే సజీవంగా ఉన్నాడు. 90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వ్యక్తి అతను. ఈ ప్రయాణంలో తను ఎదుర్కొన్న కష్టాలను వివరిస్తూ రాసిన పుస్తకమే గోట్ డేస్. బెన్యామిన్ రాసిన ఈ పుస్తకం కేరళలో 2008లో పబ్లిష్ అయ్యింది. ఇది పబ్లిష్ అవగానే ప్రతి ఒక్కరి చేతుల్లోకి వెళ్లింది. అంత ఆదరణ పొందింది గోట్ డేస్. కేరళలో ప్రతి దర్శకుడు, హీరో, ప్రొడ్యూసర్ ఈ నవల హక్కులు తీసుకోవాలని ప్రయత్నించారు. చివరకు ఆ హక్కులను మా డైరెక్టర్ బ్లెస్సీ సాధించారు. అదృష్టవశాత్తూ నజీబ్ గా నటించే అవకాశం నాకు దక్కింది. ఏడాదిన్నర తర్వాత అల్జీరియాలోని టిముమౌన్ అనే ప్లేస్ లో షూటింగ్ స్టార్ట్ చేశాం. సహార ఎడారి మధ్యలో ఉంటుందా లొకేషన్. అక్కడికి ఏ సినిమా యూనిట్ వెళ్లలేదు. మా బ్లెస్సీ సార్ కు సినిమా పిచ్చి. ఆయన వల్లే మేమంతా అక్కడ షూటింగ్ చేయగలిగాం. బ్లెస్సీ సార్ తో మలయాళ ఇండస్ట్రీ ప్రతి ఆర్టిస్ట్ ఒక్క సినిమా అయినా చేయాలనుకుంటారు. అంత గొప్ప దర్శకుడాయన. అల్జీరియా తర్వాత జోర్డాన్ తిరిగొచ్చి మిగిలిన పార్ట్ షూట్ చేశాం. 2022 కల్లా షూటింగ్ కంప్లీట్ చేసి పోస్ట్ ప్రొడక్షన్ కు వెళ్లాం. ఏడాదిన్నర పాటు పోస్ట్ ప్రొడక్షన్ జరిగింది. "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా జీరో కాంప్రమైజ్డ్ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఒక్క ఫ్రేమ్ కూడా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ లో రాజీ పడకుండా రూపకల్పన చేశాం. చిరంజీవి గారి సైరా నరసింహా రెడ్డి సినిమాలో ఓ కీ రోల్ కోసం నన్ను అడిగారు. అప్పుడు ఈ మూవీ కోసమే ప్రిపేర్ అవుతున్నా అందుకే నటించలేకపోతున్నా అని ఆ విషయాన్ని ఆయనకు వివరించాను. ఆ తర్వాత చిరంజీవి గారు రెగ్యులర్ గా మెసేజ్ స్ పంపుతూ ఉండేవారు. గాడ్ ఫాదర్ రిలీజ్ రోజున కూడా మెసేజ్ పంపారు. ఫ్యూచర్ లో అవకాశం వస్తే తప్పకుండా చిరంజీవి గారితో కలిసి పనిచేస్తా. అన్నారు.



# సమంత లైఫ్ పాఠాలు

ఏ మాయ చేశావో చిత్రంతో అందరినీ మాయ చేసింది సమంత. ఈ మూవీలో తన యాక్టింగ్, గ్లామర్ తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఒక్కసారిగా ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. బృందావనం, దూకుడు మూవీ ఆఫర్లు కొట్టేసింది. వరుస మూడు హిట్లు సాధించి స్టార్ హీరోయిన్ గా అవతరించింది. ఆ తర్వాత వరుస చిత్రాలు చేస్తూ టాప్ పొజిషన్ కు చేరుకుంది. తెలుగు త్వరగా నేర్చుకుని ఇక్కడి అమ్మాయిగా మారిపోయింది. కొన్ని నెలల క్రితం మయోసైటిస్ బారిన పడ్డ సమంత.. ప్రస్తుతం కోలుకుంది. తాను యాక్టింగ్ కు రెడీ అయ్యానని ఇటీవల తెలిపింది. ప్రస్తుతం చేతిలో సినిమాలు లేకపోయినా.. త్వరలోనే సిటాడెల్ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టివ్ గా ఉంటూ.. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కోసం వరుస అప్డేట్స్ ఇస్తుంటుంది. ఇటీవల పాడ్ కాస్ట్ ప్రారంభించి పలు విషయాలు మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఇక కొత్త పాడ్ కాస్ట్ ఎపిసోడ్ తో తాను చిన్నప్పటి నుంచి పడిన కష్టాలను గుర్తుచేసుకుంది. తాను పడ్డ బాధలను వివరించింది. చిన్నప్పటి నుంచి తనపై తానే ఎక్కువ ఒత్తిడి పెట్టుకున్నట్లు చెప్పింది. అందువల్ల చాలా ఇబ్బంది పడ్డానని పేర్కొంది. తనపై తనకు ఎక్కువ అంచనాలు ఉండేవని, అవి చాలా సార్లు నెరవేరలేదని చెప్పింది. ఆత్రుత వల్ల నిద్ర లేని రాత్రులు గడిపానని, ఆందోళన పడేదాన్ని అని తెలిపింది. "ఆందోళన భావాన్ని భరించడం చాలా కష్టం. కొన్నేళ్ల క్రితం.. కృతజ్ఞతా భావాన్ని అలవరచుకున్నాను. రోజూ నేను కృతజ్ఞత తెలిపే విషయాలను ఒక దగ్గర రాసుకుంటాను. ఇది నన్ను ఆందోళన, ఆత్రుత భావాల నుంచి బయటపడేలా చేస్తుంది. మనం ఏదైనా పనిని వేగంగా చేస్తాం. దాని ఫలితం త్వరగా రావాలని కోరుకుంటాం. నాకు అలానే అనిపిస్తుంటుంది. అందుకోసం ఓపిగ్గా ఎలా ఉండాలో నేర్చుకున్నాను" అని సమంత తెలిపింది.



# 29న 'టిల్లు స్క్వేర్'

'డీజే టిల్లు' చిత్రంతో 'టిల్లు'గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఈ చిత్రం యువత మరియు సినీ ప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. దాంతో ఈ చిత్రానికి సీక్వెల్ గా వస్తున్న "టిల్లు స్క్వేర్" కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రకటనతోనే ఈ సీక్వెల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. 'రాధిక', 'టికెటే కొనకుండా', 'ఓ మై లిల్లీ' పాటలతో పాటు ఇతర ప్రచార చిత్రాలు విడుదలై సినిమాపై అంచనాలను ఆకాశాన్నంటేలా చేశాయి. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. దీంతో ప్రమోషన్స్ లో జోరు పెంచారు మేకర్స్. సినిమా చూసిన తర్వాత సెన్సార్ సభ్యులు, ఆద్యంతం వినోదభరితంగా ఉండే చిత్రాన్ని అందించడానికి చిత్ర బృందం చేసిన ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. ఈ చిత్రాన్ని వారు ఎంతగానో ఆస్వాదించారు. ముఖ్యంగా టిల్లు పాత్ర, అతను పలికే సంభాషణలు వారిని ఎంతగానో అలరించాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి "యు/ఎ" సర్టిఫికేట్ ఇచ్చింది. 'టిల్లు స్క్వేర్' చిత్రం 'డీజే టిల్లు'ను మించిన విజయాన్ని సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. "టిల్లు" అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా వినోదభరితంగా ఈ చిత్రాన్ని రూపొందించామని పేర్కొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.